## సమగ్ర పంటల విధానమే మేలు !

దేశంలో పంటల విధానంపై సమగ్రత లోపించింది. రైతులు తమకు తోచిన పంటలు వేస్తున్నారు. ధరల కోసం దేబురిస్తున్నారు. ప్రభుత్వాలు వీలైనంత మేరకు కొంటున్నాయి. వీలుకాకపోతే చేతులెత్తేస్తున్నాయి. ముఖ్యంగా వరి, జొన్న, మక్కజొన్నలనే పండించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే దేశంలో ధాన్యం బాగా పోగయ్యింది. డిమాండ్ ఉన్న పంటలు వేయడం, సేంద్రియం వైపు మళ్లడంలో రైతులు ఇప్పటికీ వెనకడుగు వేస్తున్నారు. దీంతో సంప్రదాయ వరి పండిస్తూ చేతులు కాల్చుకుంటున్నారు. ఈ విధానం ముందుగా పోవాలి. ప్రభుత్వాలు కూడా రైతులను చైతన్యం చేయడం లేదా, ఫలానా పంటలు వేయండి అని చెప్పడం లేదు. తెలంగాణ రైతుల పరిస్థితి తీసుకుంటే ఇదే అర్థం అవుతోంది. సన్నాలు పండించిన వారికి గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. మద్దతు ధరలను మించి కొంటున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ యార్డులో సన్న వడ్లకు డిమాండ్ పెరిగింది. వరుసగా రెండ్రోజుల నుంచి 3వేలకు పైగానే మద్దతు ధరలు దక్కుతున్నాయి. ప్రభుత్వం కూడా సన్నాలు పండించాలని, ఏడు రకాలను తాజాగా గుర్తించింది. కానీ మండలాల వారిగా రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి, రైతుల పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే కేంద్రం కూడా ధాన్యం మొత్తాన్ని కొనడానికి ముందుకు రావడం లేదు. టార్గెట్లు విధించి, ఆమేరకు ధాన్యం సేకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకు చెబుతోంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఇలాగే జరిగింది. ఢిల్లీలో కూడా బీఆర్ఎస్ అధినేత, ఆనాటి సిఎం కెసిఆర్ ధర్నాకు దిగారు. అయినా నేటికీ మార్పు రాలేదు. అందువల్ల రాష్ట్రాలు తమకుతాముగా సమగ్ర పంటల విధానం అమలు చేయాలి. కేవలం ఉచిత విద్యుత్, రైతుభరోసా డబ్బులు వేస్తే సరిపోదు. ఏ పంటలు వేయాలో, వాటికి మార్కెటింగ్ ఎలా ఉంటుందో తెలియచేయాలి. ప్రభుత్వాల జోక్యం లేకుండానే రైతులు పంటలు అమ్ముకునే పరిస్థితిని తీసుకుని రావాలి. ఇక విషయానికి వస్తే ఖరీఫ్ ముంచుకొస్తున్న వేళ రబీ పంటల కొనుగోళ్లు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో పంటల కొనుగోళ్లపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసింది. రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటామంటూ చెబుతూ వచ్చిన మంత్రులు, ఇప్పుడు ఊహించని రీతిలో ప్రకటన చేశారు. ధాన్యం, మక్కజొన్న, జొన్న, కందులు, పెసర్లు.. ఇలా పంట ఏదైనా సరే ఇక రాష్ట్ర ప్రభుత్వం తరఫున పంటలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఎంత కొనాలని చెబితే అంతే కొంటామని, అంతకుమించి గింజ కూడా ఎక్కువ కొనేది లేదని స్పష్టంచేసింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇన్‌ఫార్మల్ క్యాబినెట్ సమావేశంలో పంటల కొనుగోళ్లపై సంచలన నిర్ణయం తీసుకున్నది. ధాన్యం, మక్కలు, జొన్నలు, కందులు, పెసర్లు ఇలా పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైకి నెట్టేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఏ పంటనైనా సరే కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ మీడియాకు చెప్పారు. పంటలకు మద్దతు ధరను కేంద్రమే నిర్ణయిస్తుంది కాబట్టి.. పంటల కొనుగోలు బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో ఇకపై రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోదనేది సుస్పష్టం. కేంద్రం కొనుగోలు చేస్తామని చెప్పిన పంటలను, కేంద్రం ఇచ్చిన కోటా మేరకే ఇక్కడ కేంద్రం ఇచ్చిన డబ్బులతో రైతుల నుంచి సేకరించి కేంద్రానికి అందిస్తుంది. అంతేగానీ ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కోటాకు మించి పంటలు ఉత్పత్తి అయితే ఆ పంటలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో కొనుగోలు చేయబోదు. పంటల కొనుగోళ్లలో కేంద్రం కోటా పూర్తికాగానే ఆ కేంద్రాలను మూసివేస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతో పాటు ఇతర పంటలు ఉన్నా ఇక నుంచి ప్రభుత్వం పట్టించుకోదు. మొత్తంగా ఇదే విషయం అర్థం అవుతోంది. ఇలాంటి సమయంలో ఏం చేయాలన్నది కూడా ప్రభుత్వం ప్రకటించాలి. ఎంతమేరకు వరి వేయాలో, అదికూడా ఏ రకం వేయాలో రైతులకు చెప్పాలి. ఏయే జిల్లాల్లో వరి వేయాలో, వేయకూడదో కూడా నిర్ణయించాలి. నిజానికి ధాన్యం సేకరణ బాధ్యత కేంద్రానిదే. కేంద్రం ఆదేశాల మేరకే రాష్ట్రాలు ధాన్యం సేకరణ చేసి, ఎఫ్‌సిఐకి అప్పగిస్తుంది. ఈ క్రమంలో ౹ూష్ట్రంలోని వివిధ పంటలను కేంద్ర ప్రభుత్వం కొంత మేరకే కొనుగోలు చేస్తుంది. ఉత్పత్తి అయిన ధాన్యంలో మూడో వంతు మాత్రమే కొంటుంది. ఇక పెసర్లు, కందులు, జొన్నలు, సన్‌ప్లవర్, సోయాబీన్ వంటి పంటలను మొత్తం ఉత్పత్తిలో 25శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వానికి అవసరముండి, పంట ఎక్కువగా ఉంటే మరో 5-10శాతం వరకు కొనుగోలుకు అనుమతి ఇస్తుంది. ఒత్తిడి తెచ్చినరా రాష్ట్రాలకే ఈ వెసులబాటు ఉంటుంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం.. మక్కలను మాత్రం అసలే కొనుగోలు చేయదు. ఎంత ఉత్పత్తి అయినా సరే ఒక్క గింజ కూడా కొనుగోలు చేయదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన కోటా కింద కొనుగోలు చేయగా మిగిలిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రం తన కోటా మేరకు కొనుగోలు చేసిన తర్వాత మిగిలిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తే రైతులు ఏం కావాలన్నది ఆలోచన చేయాలి. అందువల్ల పంటల విధానం అమల్లోకి రావాలి. ఏయే పంటలు వేయాలో, ఎంత విస్తీర్ణంలో వేయాలో ప్రభుత్వం నిర్ణయించాలి. అందుకు తగ్గట్లుగా ఎరువుల,విత్తనాలు సరఫరాచేసి, ఆయా పంటలనే ప్రోత్సహించడం ద్వారా సంక్షోభాన్ని అధిగమించవచ్చు.

## నీట్ రీ ఎగ్జామ్‌కు లైన్ క్లియర్

మొదటిపేజీ తరువాయి..

పిటిషన్లను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టివేసింది విద్యార్థులు, నీట్-యూజీ అభ్యర్థులు దాఖలు చేసిన ఒక ప్రత్యేక పిటిషన్‌పై తక్షణమే విచారణ చేపట్టాలని న్యాయవాది అదీల్ అహ్మద్ కోరారు. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని జూన్ 21న పరీక్ష నిర్వహించే సాధ్యాసాధ్యాలను పునఃపరిశీలించాలని ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. "మానసిక క్షోభ, తీవ్ర ఆందోళన, పరీక్ష రద్దు కావడం వల్ల తలెత్తిన అనిశ్చితి, తగినంత సన్నద్ధత సమయం లేకపోవడం, పరీక్ష సమగ్రతపై అనుమానాలు, ఇతర పరీక్షలతో తేదీలు ఒకేలా ఉండటం, నిర్వహణాపరమైన ఇబ్బందులు, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు వంటి అంశాల నేపథ్యంలో ఈ విజ్ఞప్తులు వస్తున్నాయి." అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

కాగా.. జూన్ 21న (ఆదివారం) నీట్ (యూజీ) రీ ఎగ్జామ్ జరగనుంది. ఈసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం పరీక్ష నిర్వహణ సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. పరీక్షను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు జూన్ 20న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించనుంది. అంతకుముందు ప్రశ్నా పత్రాల లీకేజీ ఆరోపణలు, భద్రతా ఆందోళనల నేపథ్యంలో ఈసారి ఎలాంటి లోపాలకు అవకాశం లేకుండా పటిష్ట భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇందులో భాగంగానే పరీక్ష రోజు మాదిరిగానే నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా, ప్రశ్నాపత్రాల రవాణా నుంచి మొదలుకొని అభ్యర్థుల తనిఖీ వరకు అన్ని వ్యవస్థలు సజావుగా పనిచేస్తున్నాయో లేదో చూసేందుకు ముందస్తుగా ఈ మాక్ డ్రిల్‌ను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుండటం విశేషం. దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో పెన్ అండ్ పేపర్ మోడ్‌లో నీట్ రీ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు 22.79 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నీట్ టెస్ట్ జరగనుంది. దివ్యాంగ అభ్యర్థులకు అదనంగా సమయం కేటాయిస్తారు. వారికి సాయంత్రం 6.20 గంటల వరకు అవకాశం ఉంటుంది. నీట్ రీ ఎగ్జామ్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సహా పోలీసులు, ప్రత్యేక భద్రతా బృందాలు, పరీక్ష నిర్వాహకులతో కలిపి మొత్తం 2 లక్షల మందికిపైగా సిబ్బందిని మోహరించినట్లు ఎన్‌టీఏ తెలిపింది. గతంలో నీట్ ఎగ్జామ్‌కు సంబంధించి ఆరోపణలు రాగా ఈసారి ఎన్‌టీఏ మరింత కఠినమైన భద్రతా ప్రమాణాలు అమలు చేస్తోంది. ఇక్కడ జీఎస్టీ ట్రాకింగ్ ఉన్న వాహనాల్లో ప్రశ్నపత్రాల రవాణా, పోలీస్ ఎస్కార్ట్‌లతో భద్రత, అన్ని కేంద్రాల్లోనూ సీసీటీవీ నిఘా వ్యవస్థ, ఢిల్లీలోని సెంట్రల్ కంట్రోల్ రూం నుంచి పరీక్షా కేంద్రాల్లోని సీసీటీవీ కెమెరాల్ని రియల్ టైమ్ మానిటరింగ్ చేయనున్నారు. దీని వల్ల ప్రతి టెస్ట్ సెంటర్‌ను అధికారులు లైవ్‌లో పర్యవేక్షించే వీలుంటుంది. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధ్రువీకరణ, హై సెన్సిటివిటీ మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు నిర్వహించనున్నారు. ఒకవేళ వేలిముద్రలు సరిగా పడకపోయినా, సాంకేతిక సమస్యలు లేదా యూఐడీఏఐ కనెక్టివిటీ లోపాలతో బయోమెట్రిక్ వెరిఫికేషన్ జరగకపోయినా విద్యార్థుల్ని పరీక్షకు అనుమతిస్తామని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. అలాంటి విద్యార్థులు సెంటర్ సూపరింటెండెంట్ ముందు రిట్టెన్ అండర్ టేకింగ్‌పై (లిఖితపూర్వక హామీ పత్రం) సంతకం చేసి, మాన్యువల్ ఐడెంటిటీ వెరిఫికేషన్ (ఇతర గుర్తింపు కార్డు) అనంతరం పరీక్ష రాయొచ్చు. విద్యార్థుల్ని పరీక్ష కేంద్రాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటలలోపు చేరుకోవాలని సూచించారు అధికారులు. ఆ తర్వాత అసలు ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. ఇక విద్యార్థులు తప్పనిసరిగా పరీక్ష కేంద్రాలకు అడ్మిట్ కార్డ్ ప్రింట్ కాపీ, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, ఒరిజినల్ ఫొటో ఐడీ తీసుకెళ్లాలి. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిల్ తీసుకెళ్లొచ్చు.

### క్షేత్ర స్థాయిలో విస్తృతంగా
# పర్యటించండి



మొదటిపేజీ తరువాయి..

సేకరించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం నుంచి శుక్రవారం జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, ఎఇలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబరు నాటికల్లా మొదటి విడతలో మంజూరైన ఇండ్లన్నీ పూర్తి అయ్యేలా, పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నిర్దేశించినట్లుగా మరో లక్ష ఇండ్ల గృహ ప్రవేశాలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఇందుకోసం ఎఇలు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ, లబ్దిదారులు ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకునేలా చైతన్య పరచాలని ఎండి గౌతం ఆదేశించారు. వారు ఇంటి నిర్మాణాల కోసం అధిక మొత్తంలో ఖర్చు పెట్టి ఇబ్బందులు పడకుండా వారికి అవగాహన కల్పించాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. లాగే వివిధ ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూం కాలనీల్లోని మౌలిక వసతుల కల్పన పనులను, వాటి కేటాయింపు ప్రక్రియపై సమీక్షిస్తూ, ఆయా కాలనీల్లోనే గృహ నిర్మాణ శాఖ ఎఇల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పనులన్నీ యుద్ధప్రాతిపదికిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు, గ్రామాల్లో గుడిసెల్లో నివస్తున్న వారి వివరాలను సమగ్రంగా సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయకుమార్, జనరల్ మేనేజర్లు మమత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సరోవర్‌కు పచ్చజెండా

మొదటిపేజీ తరువాయి..

పూర్తి స్థాయిలో సహకరించి, అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రక్షణ శాఖ , ఇండియన్ ఆర్మీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ నది పునరుజ్జీవనం , రివర్‌ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు రావడం ఒక కీలక మైలురాయి అని అభివర్ణించారు. బాపు ఘాట్ పరిసర ప్రాంతాలలో ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం వల్ల మూసీ పరివాహక ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని కేవలం ఒక నదిలా కాకుండా.. అద్భుతమైన పర్యావరణ, సాంస్కృతిక , గొప్ప ప్రజా ఆస్తిగా మార్చడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్ నగరానికి ఒక సరికొత్త పర్యాటక హంగులు తోడవుతాయని, పర్యావరణ రక్షణకు కూడా ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన ఈ గ్రీన్ సిగ్నల్‌తో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులు మరింత వేగంగా ముందుకు సాగనున్నాయి. మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో ఇదో మైలురాయన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పర్యావరణ, సాంస్కృతిక, ప్రజా ఆస్తిగా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## వాట్సాప్‌లో పాఠశాల విద్యా సేవలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల విద్యకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం, సేవలు, ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను నేరుగా వాట్సాప్ ద్వారా పొందనున్నారు. విద్యా పురోగతి, పరీక్షల సమాచారం, విద్యా సామగ్రి పంపిణీ, స్కాలర్‌షిప్‌లు, పాఠశాల కార్యక్రమాలు, ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాల వంటి అంశాలపై సకాలంలో సమాచారం అందుబాటులోకి రానుంది. ప్లాట్‌ఫారమ్‌ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ / కమ్యూనికేషన్స్ (ఎ౹ుఇ/అ) శాఖకు చెందిన ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ-మీసేవ విభాగం, పాఠశాల విద్యా శాఖతో కలిసి అభివృద్ధి చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులకు పారదర్శకంగా, సులభమైన రీతిలో వేగవంతమైన సేవలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఈ డిజిటల్ సేవలను వినియోగించుకుంటున్నారు. వాట్సాప్ ద్వారా మీసేవ ప్రస్తుతం అందిస్తున్న ప్రధాన సేవలు ఇలా ఉన్నాయి. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు,హాల్ టికెట్ల డౌన్‌లోడ్,మార్కుల మెమోలు,పరీక్షా ఫలితాలు,ఎస్ఎస్‌సీ మెమోలు, బోనెడ్ సర్టిఫికెట్లు,ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్లు,ఎస్ఎస్‌సీ మెమో సవరణల దరఖాస్తులు సేవల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, సమయంతో పాటు వ్యయం ఆదా అవుతోంది. త్వరలో అందుబాటులోకి రానున్న సేవలు తదుపరి దశలో క్రింది సేవలను కూడా వాట్సాప్ వేదికలో అందుబాటులోకి తీసుకురానున్నారు. యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ వివరాలు,విద్యార్థుల హాజరు సమాచారం,ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు,మధ్యాహ్న భోజన పథకం వివరాలు,ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలు,క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాల సమాచారం, రెసిడెన్షియల్ పాఠశాలల సంక్షేమ కార్యక్రమాల వివరాలు,విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయ సేకరణ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'ను డిజిటల్ మస్కట్‌గా పరిచయం చేశారు. పాలపిట్ట యానిమేషన్ వీడియోల ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్యమైన సమాచారం, అవగాహన సందేశాలు, వీడియోలు వాట్సాప్‌లో పంపించబడతాయి. దీనివల్ల ప్రభుత్వ విద్యా సమాచార ప్రసారం మరింత సులభంగా, ఆకర్షణీయంగా, ప్రజలకు చేరువ అవుతుంది. సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం, తల్లిదండ్రులతో ప్రభుత్వ అనుసంధానాన్ని బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు చేరువైన, సమర్థవంతమైన డిజిటల్ సేవల అందింపులో తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. వాట్సాప్ ఆధారిత పాఠశాల విద్యా సేవల ప్రారంభం తెలంగాణ డిజిటల్ పరివర్తన ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్



మొదటిపేజీ తరువాయి..

ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

### పశ్చిమాసియాలో మరోసారి
# ఉద్రిక్త పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి..

అమెరికా-ఇరాన్ మధ్య జెనీవాలో శుక్రవారం జరగాల్సిన చర్చలు వాయిదాపడినట్లుగా భావిస్తున్నారు. ఫలితంగా పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. "హిజ్బుల్లా ఉగ్రవాద సంస్థ కాల్పుల విరమణను పదేపదే ఉల్లంఘిస్తోంది. ముఖ్యంగా ఐడీఎఫ్ దళాలకు వ్యతిరేకంగా ఉగ్రవాద కుట్రలను అమలు చేస్తున్నందుకు ప్రతిస్పందనగా బెకా లోయలోని హిజ్బుల్లా ఉగ్రవాద సంస్థ మౌలిక సదుపాయాలపై వైమానిక దళం దాడి చేసింది." అని ఇజ్రాయెల్ వైమానిక దళం తెలిపింది. దక్షిణ లెబనాన్‌లో జరిగిన ఒక అనుమానిత డ్రోన్ దాడిలో ఐడీఎఫ్ ట్యాంక్ బెటాలియన్ కమాండర్‌తో పాటు మరో ముగ్గురు సైనికులు మరణించారని హిజ్బుల్లా కాల్పుల విరమణను ఉల్లంఘించిందని ఇజ్రాయెల్ దళాలు ఆరోపిస్తున్నాయి. మరణించిన అధికారిని లెఫ్టినెంట్ కల్నల్ డోర్ గెడాలియా బెన్ సిమోన్ (32)గా గుర్తించారు. అంతకుముందు గురువారం రాత్రి జరిగిన మరో హిజ్బుల్లా దాడిలో ఐదుగురు సైనికులు గాయపడ్డారని, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొంది. మరోవైపు ఈ దాడులపై ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మంత్రి ఇటామర్ బెన్ గ్విర్ స్పందించారు. లెబనాన్ మొత్తం తగలబడిపోవాలని వ్యాఖ్యానించారు. తాము సంయమనంతో గెలవలేమని, ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు తెలిపామని చెప్పారు. "ఇజ్రాయెల్ తల్లి ప్రతి కన్నీటికి, వెయ్యి మంది లెబనాన్ తల్లులు ఏడవాలి. లెబనాన్ అంతా తగలపడిపోవాలి! అమెరికన్ల పట్ల గౌరవంతో మా పౌరుల భద్రతను వదులుకోలేదని స్పష్టం చేయాలి." అని అన్నారు. అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంలో లెబనాన్ అంశాన్ని కూడా చేర్చింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్లను తక్షణమే ముగించి ఆ ప్రాంతాన్ని వీడాలని ఒప్పందంలో ప్రస్తావించారు. అయితే, దీన్ని ఇజ్రాయెల్ ముందునుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. హెజ్‌బొల్లా నుంచి తమకు పొంచి ఉన్న ముప్పు పూర్తిగా తొలగిపోయేంతవరకు దక్షిణ లెబనాన్ నుంచి వెనక్కి వెళ్లబోమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇప్పటికే తేల్చి చెప్పారు. సరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల వరకూ ఆక్రమించుకున్న ప్రాంతం నుంచి వైదొలగబోమని స్పష్టం చేశారు. ఈ ప్రకటన చేసిన కొద్ది గంటలకే ఇజ్రాయెల్ దళాలు దాడులను ముమ్మరం చేయడంతో మళ్లీ ఉద్రిక్తతలు రాజుకున్నాయి. అయితే, ఈ పరిణామాలపై ఇరాన్, అమెరికా ఇంకా స్పందించలేదు.

## సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

'బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.



## వీబీ జీరాంజీ జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి..

మార్గదర్శకాలను జారీ చేసి, నిధులను కేటాయించింది. ప్రస్తుతం నడుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోనూ వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలు, సహజ వనరుల నిర్వహణ, వ్యక్తిగత లబ్ధిదారుల పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు వంటివి నాలుగు కేటగిరీల్లో 266 పనులు ఉండేవి. తాజాగా జీరాంజీలో మౌలిక సదుపాయాలు కాకుండా మిగిలిన మూడింటిని మార్చేశారు. జల సంరక్షణలో చెక్‌డ్యామ్‌లు, కాలువలు, గల్లీప్లగ్‌లు, భూగర్భ డైక్‌ల నిర్మాణం, వర్షపు నీటి కాలువల మరమ్మతులు, చెరువులు, నిర్వహణ, ఇంకుడు గుంతలు, రీఛార్జీ షాఫ్టులు, బావులు, రీఛార్జి పిట్లు మొదలైన నీటి సంరక్షణ కట్టడాల నిర్మాణం లేదా పునరుద్ధరణ, సాగునీటి బావులు, సూక్ష్మ - సాగునీటి కాలువలు మరమ్మతులు, నిర్వహణ, స్ప్రింక్లర్ సాగునీటి వ్యవస్థ ఏర్పాటు, బంజరు భూముల్లో మొక్కల పెంపకం, అటవీకరణ, భవనాలపై వర్షపు నీటి సంరక్షణ పనులు.గ్రామీణ మౌలిక సదుపాయాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ, సామాజిక భవనాలు, క్రీడా మైదానాలు, ఆరోగ్య కేంద్రాలు, పశు వైద్య కేంద్రాలు, మార్కెట్ యార్డులు, శ్మశాన వాటికలు, సంతలు, గ్రంథాలయాలు, కల్యాణ మండపాలు, పాఠశాలల అదనపు గదులు, ప్రయోగశాలలు, వ్యాయామశాలలు, ప్రజా శౌచాలయాలు, వంట గదులు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు, రోడ్లు, కల్వర్టుల నిర్మాణ పనులు, ప్రహరీలు. భూమి అభివృద్ధి, రాతిగట్లు, పండ్ల తోటల పెంపకం, సంరక్షణ పనులు, పశువులు, మేకలు, పట్టు పరిశ్రమ, చేపల చెరువులు, కల్లాలు, చేపలు ఎండబెట్టే ప్లాట్‌ఫారాలు, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, శుద్ధికేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ హస్తకళల శిక్షణ కేంద్రాలు, కుటీర పరిశ్రమ వసతుల నిర్మాణాల పనులు. విపత్తుల నిర్వహణలో భాగంగా వరద రక్షణ గోడలు, మరమ్మతులు, గట్ల నిర్మాణం, కొండ చరియలు, విరిగిపడకుండా నివారించే పనులు, విపత్తుల అనంతరం పునరావాస పనులు, నేల స్థిరీకరణ, గ్రామీణ రోడ్లు, సామాజిక ఆస్తుల పునరుద్ధరణ, అడవుల్లో మంటల నివారణ, మొక్కల పెంపకం, అగ్నిమాపక పరికరాల నిల్వ కేంద్రాల నిర్మాణం, అటవీ జంతువులు, పక్షుల సంరక్షణ కేంద్రాల పునరుద్ధరణ పనులు.'పంటల సీజన్‌లోనే రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అదే సమయంలో వనమహోత్సవం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు ఉపాధి హామీ ద్వారా చేపడతాం. 60 రోజుల విరామంతో మొక్కలు నాటే ప్రక్రియ నిలిచిపోతోంది. అది కేంద్రం చేపట్టిన హరితభారత లక్ష్యానికి విరుద్ధం. ఈ విరామం వల్ల ఆదివాసీలు, కొండ ప్రాంతాల్లో నివసించే వారి ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి.' అని సీతక్క తెలిపారు.

## ఫాల్కన్ ఇన్వాయిస్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే ఫాల్కన్ గ్రూప్ ఎండీ అమర్‌దీప్ కుమార్‌తో పాటు పలువురు కీలక నిందితులు అరెస్టయ్యారు. తాజాగా ముంబైకి చెందిన ఈ కీలక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ అప్లికేషన్, వెబ్‌సైట్ ద్వారా దేశవ్యాప్తంగా 7,056 మంది నుంచి పెట్టుబడుల రూపంలో నగదు సేకరించినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. అధిక లాభాల ఆశ చూపి డిపాజిటర్ల నుంచి ఏకంగా రూ.4,215 కోట్లు తీసుకున్నట్లు తేల్చారు. వీరిలో 4,065 మందిని క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రూ.792 కోట్ల మేర మోసం చేసినట్లు తెలిపారు. కాగా, అమర్‌దీప్ కుమార్‌తో షేక్ మొహిదీన్ కుమ్మక్కై పేమెంట్ గేట్‌వే సేవల ద్వారా డిపాజిట్లు సేకరించేందుకు సహకరించినట్లు సీఐడీ అధికారులు తేల్చారు. దీంతో ఈ కంపెనీతో సుమారు రూ.7.5 కోట్ల లావాదేవీలు జరిగినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ మేరకు నిందితుడు షేక్ మొహిదీన్‌ను అరెస్టు చేసిన సీఐడీ అధికారులు రిమాండ్‌కు తరలించారు.

## హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

మొదటిపేజీ తరువాయి..

ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు.

## సుభాష్ నగర్ లో యోగా అవగాహన కార్యక్రమం




**ఇచ్చోడ , సికె న్యూస్ ప్రతినిదిజూన్ 19,....**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక సుభాష్ నగర్ లో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగా శిక్షకురాలు స్వప్న మాట్లాడుతూ...ఈనెల ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో ...జూన్ 21న నిర్వహించనున్న.... అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం... నిర్వహించబడుతుంది అని కావున ఇందులో ప్రజలు, పాఠశాలలు, ఆరోగ్య కార్యకర్తలు (ూచీవీలు) పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తుంది అని ప్రతి ఒక్కరూ ఈ అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు... నోట్ :ఈ సెషన్‌కు హాజరయ్యేవారు తమ సొంత యోగా మ్యాట్‌లను తీసుకురావాలని సూచించడమైనది....

## ‘దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ’

- భావి భారత ప్రధానిగా చూడడమే ప్రజల ఆకాంక్ష
- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పార్టీ ముఖ్య నాయకులు మద్ది వీరారెడ్డి, వెంకట్‌కృష్ణ, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, రవి, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్స్ ఆరెంపుల బద్రిసాయి, బొడ్డు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌లో ఓటర్లు భాగస్వాములు కావాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సి కె న్యూస్ డిస్టిక్ స్టాపర్ వనపర్తి జిల్లా, జూన్ 19:** జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి ఓటరు పాల్గొని తమ వివరాలను ధృవీకరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, ప్రజలు సరైన సమాచారం అందించి సహకరించాలని సూచించారు. జూలై 31న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించి పరిశీలన అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.

జిల్లాలోని 316 పోలింగ్ కేంద్రాలకు బీఎల్‌వోలు, సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఓటర్లు తమ పేర్లు ఒకే చోట మాత్రమే నమోదు చేసుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు చేసుకుంటే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి.

**భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆర్,ఆర్, ఇరిగేషన్ భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 19,** జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను సత్వరమే పరిష్కరించాలని ఆర్,ఆర్, ఇర్రిగేషన్ భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం అశ్వాపురం మండలంలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదటి పంప్ హౌస్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం బీజీ కొత్తూరులోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ మొదటి పంప్ హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లాలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, సీతమ్మసాగర్ బహుళార్ధక ప్రాజెక్టు, పులుసుబొంత, సింగభూపాలెం ప్రాజెక్టులతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, అటవీ అనుమతులు, సర్వే పనులు, కోర్టు కేసుల పురోగతిపై ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రైతులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవార్డుల జారీ మరియు పరిహారం చెల్లింపుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఫేజ్--1 కింద 1,522 ఎకరాల భూసేకరణకు గాను మొత్తం అవార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఫేజ్--2లో 2,365 ఎకరాలకు అవార్డులు జారీ చేసి భూనిర్వాసితులకు పరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. ఫేజ్--3లో 1,621 ఎకరాలకు గాను 1,350 ఎకరాలకు అవార్డులు జారీ చేయగా, 903 ఎకరాలకు పరిహారం చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించి ప్రభుత్వ నిధులు అందిన వెంటనే పరిహారం చెల్లింపులు పూర్తి చేస్తామని చెప్పారు. డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు--1, 2, 6లకు సంబంధించిన భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నట్లు వివరించారు.

అలాగే సీతమ్మసాగర్ బహుళార్ధక ప్రాజెక్టు, పులుసుబొంత, సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పురోగతిని కమిషనర్‌కు వివరించారు. భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎస్‌డీఎల్‌సీలు రవీంద్రనాథ్, వెంకట్రావు, మండల తహసీల్దార్లు, భూసేకరణ విభాగ అధికారులు రమేష్, యాసీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచకు గర్వకారణం, అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన దీతిక శ్రీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 19,** పాల్వంచకు చెందిన ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థిని దీతిక శ్రీ 2026లో నిర్వహించనున్న 2వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ కు ఎంపిక కావడం విశేషం.

అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు శిక్షణలో కఠోర సాధన చేస్తూ ప్రతిభ కనబరిచిన దీతిక శ్రీ, తన ప్రతిభతో “వండర్ కిడ్ అవార్డు” ను కూడా” అందుకుంటాను అని తెలిపిందిఎ . దీతిక శ్రీ తల్లిదండ్రులు శ్రీనివాస్ మరియు సుమలత తమ కుమార్తె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కె. చంద్రశేఖర్ , సీఐ కిరణ్ దీతిక శ్రీని అభినందిస్తూ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి పాల్వంచకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు మాట్లాడుతూ, దీతిక శ్రీ ఎంతో కష్టపడి సాధన చేసే విద్యార్థిని అని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించే సామర్థ్యం ఉందని తెలిపారు.

## అంగరంగ వైభవంగా గుండాలమ్మ తల్లి బోనాల జాతర

**గ్రామ పురోహితులు కొంపల్లి కృష్ణశాస్త్రి**



**సీకే న్యూస్ ప్రతినిధి** గరిడేపల్లి మండల కేంద్రంలో ఉన్న గుండాలమ్మ తల్లి దేవాలయం యందు గ్రామ ప్రజలందరూ కులమతాలకతీతంగా అంగరంగ వైభవంగా గుండాలమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు గ్రామంలో పాడిపంటలు చల్లగా పండాలని పశుసంపద చల్లగా ఉండాలని గ్రామ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామస్తులు బోనాల పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు భక్తుల నడుమ ఉత్సాహంగా కోదాడ మెయిన్ రోడ్డుపై ఊరేగింపు నిర్వహించి భక్తి సిద్దలతో పూజా కార్యక్రమం చేసి తదనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా యడవెల్లి చంద్రశేఖర్ రెడ్డి



**జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి**

**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కల్మలచెరువు గ్రామానికి చెందినయడవల్లి చంద్రశేఖర్ రెడ్డి నియామక ఉత్తర్వులను బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి వారిని నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగినది బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడకు వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగినది ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని చెప్పడం జరిగినది వారికి ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబిసి జిల్లా నాయకులు జెనిగలశ్రీనివాస్ గౌడ్ , జిల్లా కౌన్సిలింగ్ నెంబరు నర్సింగ్ అంజయ్య ,జిల్లా నాయకులు రావుల ఆంజనేయులు గౌడ్ , మండల సీనియరూ నాయకులు తాళ్ల నరేష్ ,మండల ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, తెలగొర్ల వీరబాబు, అనంత్ వెంకటేశ్వర్లు, మామిడి సత్యనారాయణ, సీనియర్ నాయకులు గుగులోతు రాజు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ తాళ్లూరి స్వప్న.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ముఖ్యఅతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమాన్ని జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న కన్నెబోయిన గోపి యాదవ్, అంబటి వెంకటేశ్వరరావు కలిసి లబ్ధిదారులు గుంటముక్కల రమాదేవి -రామకృష్ణ ఇంటిని ప్రారంభించారు.లి ఈ సందర్భంగా రమాదేవి -- రామకృష్ణ దంపతులకు శు భాకాంక్షలు తెలియజేసి, వారి కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరై గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ..లి పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో.... బందెల నాగార్జున, జగన్నాధపురం గ్రామ శాఖ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు, మొదటి వార్డ్ సభ్యులు తోటకూరి హరీష్, తాళ్లూరి రమేష్, పందిళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నాగసూరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు చిర్ర సుబ్బయ్య, బొప్పారం గ్రామ శాఖ అధ్యక్షుడు హలీమ్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు, పాలుగోన్నారు.

## గంగుల వారి నూతన పట్టు వస్త్రాలంకరణలో బిఆర్ఎస్ నాయకులు

**మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్**



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గంగుల జానకి రాముల కుమారులు ఆయన గంగుల బాల సైదులు వారి కుమారుల నూతన పట్టువస్త్రాలు అలంకరణలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ మరియు మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరశీ రెడ్డి శంబిరెడ్డి తో కలిసి చిన్నారులను ఆశీర్వదించారు అదేవిధంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులతో విందుభోజనం చేసి ఆనందింప చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అడ్వకేట్ జక్కుల నాగేశ్వరరావు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ముంగి అచ్చయ్య గ్రామ బిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం ఘనంగా ఎన్నిక.

### భద్రాచలాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 19, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ 14వ నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకుంది. సంస్థ అధ్యక్షుడిగా ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారిగా ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ కృష్ణ ప్రసాద్, వీరయ్య, మహిళా విభాగం జాయింట్ కార్యదర్శిగా లక్ష్మీ సావిత్రి, పీఆర్ఓగా సంపత్, లీగల్ అడ్వైజర్గా రామరాజు తిరుమలరావు నియమితులయ్యారు. హార్టికల్చర్ అడ్వైజర్లుగా లయన్స్ డాక్టర్ గొల్ల భూపతిరావు, కామిశెట్టి కృష్ణ (పార్క్ కృష్ణ) బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర, పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ, పాకాల దుర్గాప్రసాద్, భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్, పల్లంటి దేశప్ప, క్వెస్ట్ రాజారెడ్డి, చిట్టి లలిత, డాక్టర్ గొల్ల భూపతిరావు, ఉమాశంకర్ నాయుడు, పార్క్ కృష్ణార్జునరావు, బొలిశెట్టి రంగారావు, చింతిరియాల రవికుమార్, పరమి సోమశేఖర్, సోమరులు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం పుణ్యక్షేత్రం మాత్రమే కాకుండా పచ్చదనానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. యువ నాయకత్వంతో ఏర్పడిన గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం భద్రాచలాన్ని మరింత హరితవనంగా తీర్చిదిద్దాలని సూచించారు.

పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజ సేవతో పాటు పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా నిజమైన పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్ మాట్లాడుతూ భద్రాచలం వంటి పవిత్ర క్షేత్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

అనంతరం నూతన అధ్యక్షుడు ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శి భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2026-27 సంవత్సరాన్ని భద్రాచలం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకునే విధంగా భారీ ఎత్తున వృక్షారోపణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజల సహకారంతో వేలాది మొక్కలు నాటి భద్రాచలాన్ని మరింత పచ్చదనంతో నింపేందుకు కృషి చేస్తామని చెప్పారు.

అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని, అలాంటి పవిత్ర క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే మహోన్నత వృక్షారోపణ కార్యక్రమాలను విజయవంతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని నూతన కార్యవర్గం పేర్కొంది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రీన్ భద్రాద్రిని ప్రజలకు మరింత చేరువ చేస్తామని సభ్యులు తెలిపారు.

## భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి.

- రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్
- సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి.
- రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 19, భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, సాదా బైనామా, నాన్- కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

శుక్రవారం హైదరాబాద్ నుండి పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా పురోగతిని పరిశీలిస్తూ పెండింగ్లో ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడీఓసీ కాలనీలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. జిల్లాలో భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, రీ-సర్వే, నక్షా కార్యక్రమాల పురోగతిపై వివరాలను రాష్ట్ర అధికారులకు నివేదించారు.

ఈ సమావేశంలో ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాసరావు, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## భాధితుడిని పరామర్శించిన మాజీ మార్కెట్ అధ్యక్షులు :- గౌని బుచ్చారెడ్డి



పెబ్బేరు మున్సిపాలిటీ జూన్ 19 ( సి కే న్యూస్ ) పెబ్బేరు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సోప్పరి బీచ్చల్లి 5 రోజుల క్రితం పాతపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాధం జరగడం, కుడి చేయికి గాయం కావడంతో పెబ్బేరు సరోజినీ హాస్పటల్లో చేరడం జరిగింది. ఇంటి విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ అధ్యక్షులు గౌని బుచ్చారెడ్డి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యం చెప్పుతూ, మేము ఉన్నామని భరోసా ఇచ్చారు..ం

## విద్యార్థుల చదువుకు అండగా ఉంటాం...

- మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్...
- కేజీబీవీ,చెంచువాడ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ



పెబ్బేరు జూన్19 (సి కే న్యూస్)విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల, (కేజీబీవీ),చెంచువాడ పాఠశాలలో నిర్వహించిన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు నూతన పాఠ్యపుస్తకాలను అందజేసి ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు,విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు.పుస్తకాలు కేవలం జ్ఞానాన్ని పంచడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు ఏకాగ్రతతో కష్టపడి చదివినప్పుడే భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి" అని చైర్మన్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.కస్తూర్బా విద్యాలయాల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు అందుతున్నాయని, విద్యార్థినులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని తల్లిదండ్రులకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం పాఠశాల ఆవరణంలో మున్సిపల్ చైర్మన్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని,మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి,ఎంఈఓ జయరాములు,కౌన్సిలర్ జములమ్మ,కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, హై స్కూల్ హెడ్మాస్టర్ నరసింహా గౌడ్, చెంచువాడ పాఠశాల హెడ్మాస్టర్ చిన్న రాముడు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు,రణధీర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి,బూరమోని రాములు యాదవ్,రంగం నరసింహ,వెంకట్రాములు, ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రొద్దుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని చదువుతున్న పిల్లలకు మంచి విద్యను అందించాలని ప్రభుత్వ స్కూల్లో పిల్లలు చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి గారు గ్రామ పదవ వార్డ్ మెంబర్ శ్రీమతి తూములూరి పద్మావతి గ్రామ పెద్దలు శ్రీ తూములూరి సత్యం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలు గ్రామస్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రొద్దుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని చదువుతున్న పిల్లలకు మంచి విద్యను అందించాలని ప్రభుత్వ స్కూల్లో పిల్లలు చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి గారు గ్రామ పదవ వార్డ్ మెంబర్ శ్రీమతి తూములూరి పద్మావతి గ్రామ పెద్దలు శ్రీ తూములూరి సత్యం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలు గ్రామస్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు

## బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు..

**తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కడమంచి సహదేవుడు ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించిన బేడ బుడగజంగాలులి..**



జోగులాంబ గద్వాల్ సికే న్యూస్ ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు టిపిసిసి ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై మొదటిసారిగా గద్వాల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. బిజెహెచ్ పిఎస్ జోగులాంబ గద్వాల్ జిల్లా మాజీ అధ్యక్షుడు సిరిగిరి కృష్ణ అధ్యక్షతనలో ఈ యొక్క కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి గొప్ప గొప్ప పదవులు చేపట్టలని ఇంకా రాబోయే కాలంలో ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీలుగా నామినేట్ పోస్టుల్లో మన జాతి బిడ్డలు ఎదగాలి మునుముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ అసెంబ్లీలో మన వాయిస్ వినిపించాలని మనకు ఇచ్చిన రిజర్వేషన్లలో మన వాటా ఒకటి నుండి రెండు వరకు పెంచుకోవాలని ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలని రాష్ట్రం నలువైపులా ప్రతి ఒక్క బేడ బుడగంగాలని కలుపుకుని ముందుకు వెళ్లాలని మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి తెలంగాణ గౌరవ అధ్యక్షుడు కళ్యాణం సోమయ్య, నాగేష్, సవారి, పరశురాం, రాజు, పెద్ద బిసి, శ్రీరామ్, శీను, వెంకటేష్, కృష్ణ , గోపాల్, రాజు, శీను, బాలమద్ది, ఘనుడు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి కొబ్బరి చెట్టు దగ్ధం

**కొత్తగూడ మండలంలోని లాడాయిగడ్డ గ్రామంలో పిడుగు పడటంతో కొబ్బరి చెట్టు దగ్ధమైంది.**

సికే న్యూస్ కొత్తగూడ మండల (పతినిధి

కొత్తగూడ మండలంలోని లాడాయిగడ్డ గ్రామంలో పిడుగు పడటంతో కొబ్బరి చెట్టు దగ్ధమైంది. గ్రామానికి చెందిన బీరవెల్లి సుదర్శన్ ఇంటి ఆవరణలో ఉన్న కొబ్బరి చెట్టుపై శుక్రవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడ్డ సమయంలో పిడుగు పడింది. పిడుగు తీవ్రతకు చెట్టు పైభాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో మంటలు, పొగలు ఎగసిపడగా స్థానికులు భయాందోళనకు గురయ్యారు."



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు సర్పంచ్ తాళ్లూరి స్వప్న -రమేష్ ప్రత్యేక చర్యలు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జగన్నాథపురం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని జగన్నాథపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న -రమేష్ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామ పంచాయతీ ట్యాంకర్తో పాటు మత్తేపల్లి పంచాయతీ ట్యాంకర్ను కూడా వినియోగించి గ్రామంలోని ప్రతి వీధికి తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

ఇటీవల అకాల వర్షాలు, గాలివానల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో నీటి పంపింగ్కు ఆటంకం ఏర్పడినప్పటికీ, కరెంట్ అందుబాటులోకి వచ్చిన వెంటనే ట్యాంకులను నింపి సాయంత్రం వేళలలోనైనా ప్రజలకు నీటిని అందించేలా చర్యలు చేపడుతున్నారు.

ఎన్నిఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్పంచ్ నిరంతరం శ్రమిస్తూ గ్రామ ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలందిస్తున్న సర్పంచ్ను గ్రామ ప్రజలు అభినందిస్తూ, ఆయన సేవా భావాన్ని కొనియాడుతున్నారు..

## డయల్ యువర్ డీఎం ఫోన్-ఇన్ కార్యక్రమం



సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:వనపర్తి పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రయాణికులకు డిపో మేనేజర్ ఎం. దేవేందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సమస్యలు, సూచనలు, సలహాలు మరియు ఫిర్యాదులను స్వీకరించేందుకు "డయల్ యువర్ డీఎం" ఫోన్-ఇన్ కార్యక్రమంను శనివారం, 20-06-2026 తేదీన ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రయాణికులు తమ అభిప్రాయాలు, సూచనలు, ఫిర్యాదులను 99592 26289 నంబర్కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఇట్లు, ఎం. దేవేందర్ గౌడ్ డిపో మేనేజర్, వనపర్తి

# నన్నక కు డాక్టర్ పట్టా ప్రధానం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ు== మెడికల్ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదరం రాజనరసింహ, రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్రకుమార్ లు హాజరై ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసిన నాగులవంచ గ్రామానికి చెందిన నన్నక భార్గవ్‌కు డాక్టర్ పట్టాను ప్రదానం చేసి అభినందించారు. విద్యార్థులు వైద్య రంగంలో ఉన్నత సేవలు అందించి సమాజానికి ఉపయోగపడాలని అతిథులు ఆకాంక్షించారు. నన్నక భార్గవ్ డాక్టర్ పట్టా అందుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఆర్ మెడికల్ కాలేజీ చైర్మన్ ఢ వికారాబాద్ జిల్లా పరిగి మీూా టి. రామ్మోహన్ రెడ్డి, నన్నక శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, అప్పారావు, అంబటి రవికుమార్, మరీదు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులను ప్రారంభించిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ప్రజా పాలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నాగిలిగొండ గ్రామానికి చెందిన లబ్ధిదారులు చాట్ల చంద్రం--శ్యామల దంపతులకు మంజూరైన ఇంటి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఇంటి స్లాబ్ పనులను శుభప్రదంగా ప్రారంభిస్తూ.. మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లిఅంబటి వెంకటేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో... జిల్లా మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, నాగిలిగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణ, పంది మురళి, పంది వీరభద్రం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన...**




**సికే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** సరితమ్మ.కాంగ్రెస్ పార్టీ యువతకు, ప్రజలకు స్ఫూర్తిదాయక నాయకుడు, ప్రజాస్వామ్య పరిరక్షకుడు శ్రీ రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ కార్యాలయం నందు జన్మదిన వేడుకలలో తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల సహకార సమాఖ్య (ు+టా+ణజఖీూ) చైర్‌పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి సరిత తిరుపతయ్య అధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు...ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ దేశ యువతకు ఉపాధి, అవకాశాల కల్పనే రాహుల్ గాంధీ ప్రధాన లక్ష్యమని అన్నారు.యువతే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి అని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ దేశంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడని ఆయన అన్నారు.ఉద్యోగ నియామక పరీక్షలలో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది యువత తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "ఉద్యోగాలు రావాలంటే విధానాల్లో మార్పు రావాలి"అని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చే భారతదేశ నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ మరింత ప్రజాసేవ చేసేందుకు బావి భారత ప్రధానమంత్రి కావాలని సరితమ్మ కోరుకుంటున్నట్లు తెలిపారు.బీజేపీ ప్రభుత్వం కొద్దిమంది పెత్తందారులను ప్రోత్సహించే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు..సాధారణ ప్రజలు, రైతులు, యువత ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.రాహుల్ గాంధీకి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని కోరుతూ పార్టీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్ రెడ్డి,డి.ఆర్.శ్రీధర్,ఎల్లప్ప,సర్పంచ్ నిత్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాల వెంకట్ రెడ్డి, సద్దనోముపల్లి గోపాల్,పాతపాలెం ఆనంద్ గౌడ్,పటేల్ శ్రీనివాసులు,అచ్చన్న గౌడ్,కృష్ణయ్య గౌడ్,సతీష్ యాదవ్,తిమోతి,రాజారెడ్డి,తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం త్వరగా పూర్తి చేయాలి ....

**ప్రత్యేక టీములు సమన్వయంతో పని చేయాలి.**

**సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,గద్వాల ఎమ్మెల్యే ...**

**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సమావేశంలో హాజరయ్యారు.

నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ ఆలస్యం కావడంపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రెవిన్యూ, సర్వే, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిపి ఏర్పాటు చేసిన ప్రత్యేక టీములు సమన్వయంతో పని చేయాలన్నారు.

గట్టు ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్, సమాంతర కాలువల నిర్మాణానికి ఇంకా అవసరమైన భూసేకరణ వేగవంతం కావాలన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా వివిధ ప్యాకేజీలలో పెండింగ్ లో ఉన్న 541 ఎకరాల్లో గత 15 రోజుల్లో 56 ఎకరాలకు ప్రిలిమినరీ డిక్లరేషన్ ఇచ్చినందున మిగిలిన భూసేకరణ కూడా చేపట్టాలన్నారు. మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను కూడా వేగవంతం చేయాలన్నారు. భూ సేకరణకు సంబంధించి ఎవరైనా రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైతే సంబంధిత గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రాజెక్టుల ఆవశ్యకత, ప్రభుత్వ అవసరాల గురించి వివరించి ఒప్పించాలన్నారు.

ఇక నుంచి ప్రతి శుక్రవారం జిల్లాలో ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి రివ్యూ నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులు భూసేకరణ విషయంలో ఎప్పటికప్పుడు పురోగతిని సాధించి నివేదికలు సమర్పించాలన్నారు. అనంతరం ఆయా మండలాల వారీగా వివిధ గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన భూసేకరణ పై సంబంధిత మండలాల అధికారులతో క్షుణ్ణంగా అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఈలు సంజీవ్ ప్రసాద్, శ్రీనివాసులు, ఇతర ఇంజనీర్లు, ఆయా మండలాల తహసిల్దార్ లు, సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 2029 లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలి.




**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 19.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ పట్టణ అధ్యక్షులు జానకి రాములు ఆధ్వర్యంలో

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేకు కట్ చేసి మీడియాతో నాయకులు మాట్లాడుతూ.

దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా సహదేవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు సామాజిక న్యాయం అందించేందుకు రాహుల్ గాంధీ నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని అన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 2029 లో ప్రధానిగా చూడాలనేది ప్రజల ఆకాంక్ష అని భవిష్యత్తులో ఇది సాకారం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ జిల్లా నాయకులు వాకిటి అనంతరెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి ఉప సర్పంచ్ మల్గ మాధవి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకిరాములు నాయకులు చెరుకు శివయ్య గౌడ్ పలుసం సతీష్ గౌడ్ ఖాదిరుల్ల ఖాద్రీ అయిటిపాముల రవీంద్ర రేఖల ప్రభాకర్ హూక్కుర్తి స్వామి కొందూరు సాయి బొడిగె సాయిలు చిలుగురి సత్తిరెడ్డి బత్తిని వరుణ్ గౌడ్ బుడిగె సాయిలు గంధమల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కి ఇంజనీరింగ్ ఆఫీసు కోరుకు వినతి పత్రం

**మానపాడు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్...**

మానోపాడు సమితిలో ఉండవలసినటువంటి =ఔూ డిప్యూటీ ఇంజనీరింగ్ ఆఫీస్ ఎర్రవల్లి లో ఉన్నందున యూత్ కాంగ్రెస్ మానోపాడు మండల అధ్యక్షుడు శేఖర్ గౌరవ కలెక్టర్ ని కలిసి =ఔూ డిప్యూటీ ఇంజనీరింగ్ ఆఫీసును మానోపాడు సమితికి మార్చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖ ఖ మధు మరియు రంగన్న పాల్గొనడం జరిగింది



# నీట్ (యుజి) పరీక్షలకు భద్రతా చర్యలు-జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** జోగులాంబ గద్వాల, జూన్ 19(మెట్రో న్యూస్) : జోగుళాంబ గద్వాల జిల్లాలో జూన్ 21వ తేదిన నిర్వహించనున్న నీట్ (యుజి)--2026 ప్రవేశ పరీక్షల నేపథ్యంలో ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు గద్వాల పట్టణంలో సెక్షన్ 163 భారతీయ నాగరిక సురక్షా సంహిత--2023 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష రోజు ఆదివారము మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు.ఈ మేరకు పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా ఉండటం పూర్తిగా నిషేధమని, అలాగే సభలు, సమావేశాలు, ర్యాలీలు, దర్నాలు నిర్వహించరాదని ఎస్పీ తెలిపారు. మైకులు, డీజేలు వినియోగంపై కూడా పూర్తి నిషేధం విధించినట్లు చెప్పారు. పరీక్షల సమయాల్లో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ కేంద్రాలు, స్టేషనరీ దుకాణాలు తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, అవన్నీ గద్వాల పట్టణ పరిధిలోనే ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, పరిసర ప్రాంతాల్లో నిరంతర పోలీస్ పెట్రోలింగ్ బృందాలను నియమించినట్లు చెప్పారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే నిఘా బృందాలను ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# పాత ఫోన్ అమ్ముతున్నారా? మీ పర్సనల్ డేటా లీకయ్యే ఛాన్స్.. సర్వేలో షాకింగ్ నిజాలు



భారతదేశంలో సెకండ్ హ్యాండ్ స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు జోరందుకుంటున్న.. ప్రజల్లో డేటా సేఫ్టీ గురించి భయాలు ఇంకా పోలేదు. తాజాగా జరిపిన ఒక సర్వేలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సుమారు 8వేల మందిపై జరిపిన ఈ సర్వే ప్రకారం.. చాలామంది పాత ఫోన్లను అమ్మడానికి వెనుకాడుతున్నారు. అందులో 69% మంది పాత ఫోన్లను అసలు అమ్మడం లేదు. కారణం.. వారి వ్యక్తిగత సమాచారం బయటకు ఎక్కడ లీక్ అవుతుందోననే భయం. 74% మంది ఫోన్ అమ్మిన తర్వాత వాళ్ళ పర్సనల్ డేటా దుర్వినియోగం అవుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. అయిన.. 56.6% మంది ఇప్పటికే పాత ఫోన్లను అమ్మడం లేదా ఎక్స్ఛేంజ్ చేయడం చేశారు.

**డేటా సేఫ్టీకే ఫస్ట్ ప్రయారిటీ**

ఇంతకుముందు ఫోన్ అమ్మేటప్పుడు ఎక్కువ ధర ఎక్కడ వస్తే అక్కడ అమ్మేసేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. 45.3% మంది డేటా సేఫ్టీకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. కేవలం 29.5% మంది మాత్రమే మంచి ధర వస్తే అమ్మేందుకు ఇంపార్టెన్స్ ఇస్తున్నారు.

**ఫ్యాక్టరీ రీసెట్ చేస్తే డేటా పోతుందా**

చాలామంది ఫోన్ అమ్మేముందు ఫ్యాక్టరీ రీసెట్ చేస్తే సరిపోతుందని అనుకుంటారు. కానీ అది నిజం కాదు. 83.3% మంది ఫోన్ అమ్మే ముందు ఫ్యాక్టరీ రీసెట్ చేస్తున్నారు. కానీ, అందులో 41.1% మందికి ఫ్యాక్టరీ రీసెట్ చేసినా డేటా శాశ్వతంగా డిలీట్ అవ్వదనే విషయం తెలుసు. సర్వేలో పాల్గొన్నవారిలో 31% మంది డిలీట్ అయిపోయిన డేటాను రికవరీ టూల్స్ ద్వారా మళ్లీ వెనక్కి తెప్పించగలిగారు కూడా.

**ఫ్యాక్టరీ రీసెట్ వేరు, సెక్యూర్ డిలీషన్ వేరు.**

ఫ్యాక్టరీ రీసెట్ చేసినప్పుడు కేవలం యాప్స్, ఫైల్స్ పైకి కనిపించకుండా పోతాయి

అంతే. కానీ ఆ డేటా అంతా ఫోన్ హార్డ్‌వేర్‌లోనే ఉంటుంది. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల సాయంతో దానిని మళ్లీ బ్యాకప్ చేసి దొంగిలించవచ్చు. అదే 'సెక్యూర్ డేటా డిలీషన్'లో అయితే, డేటాపై పదే పదే వేరే సమాచారాన్ని ఓవర్‌రైట్ చేస్తారు. దీనివల్ల పాత డేటాను తిరిగి బ్యాక్ అప్ చేయడం అసాధ్యం.

# క్రెడిట్ కార్డ్ పోయిందా? వెంటనే ఈ పని చేయకపోతే చిక్కుల్లో పడతారు జాగ్రత్త..




ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి జేబులోనూ క్రెడిట్ కార్డ్ కామన్‌గా మారిపోయింది. షాపింగ్ నుంచి రోజువారీ ఖర్చుల వరకు అన్నింటికీ ఇదే దిక్కు చాలా మందికి. అంతగా ఉపయోగపడే క్రెడిట్ కార్డ్ ఎక్కడైనా పోతే మాత్రం గుండె ఆగినంత పనవుతుంది. కార్డ్ పోయిందని తెలియగానే చాలామంది కంగారుపడి ఏం చేయాలో తెలియక సమయాన్ని వృథా చేస్తుంటారు. అయితే ఆ సమయంలో ఎంత అలర్ట్‌గా ఉంటే అంత సేఫ్ లేదంటే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. కార్డ్ పోయిందని తెలిసిన మరుక్షణమే ఏమాత్రం ఆలస్యం చేయకుండా మొదటిగా చేయాల్సిన పని దాన్ని బ్లాక్ చేయడటమే. బ్యాంక్ మొబైల్ యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ సర్వీస్ లేదా కస్టమర్ కేర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి వెంటనే కార్డ్‌ను లాక్ చేయవచ్చు. ఇలా చేయడం వల్ల మీ కార్డ్ వేరే ఎవరి చేతికి చిక్కినా.. దాని నుండి ఎలాంటి లావాదేవీలు జరగకుండా అడ్డుకోవచ్చు. తప్పుడు పనులకు వాడకటాన్ని అడ్డుకోవచ్చు.

**ట్రాన్సాక్షన్ హిస్టరీ చెక్..**

కార్డ్ బ్లాక్ చేసిన తర్వాత.. మీ అకౌంట్‌కు సంబంధించిన ఇటీవలి లావాదేవీలను చాలా జాగ్రత్తగా పరిశీలించండి. మీ అనుమతి లేకుండా, మీకు తెలియకుండా ఏవైనా అనుమానాస్పద పేమెంట్స్ జరిగాయేమో చూసుకోండి. ఒకవేళ మీ దృష్టికి రాకుండా ఏదైనా మోసం జరిగినట్లు గుర్తిస్తే.. వెంటనే ఆ విషయాన్ని బ్యాంక్ దృష్టికి తీసుకెళ్లి 'డిస్ప్యూట్ రిజల్యూషన్' కోసం రిపోర్ట్ చేయాలి.

**బ్యాంకుకు అధికారికంగా సమాచారం..**

కార్డ్ బ్లాక్ చేయడంతో పాటు, మీ క్రెడిట్ కార్డ్ పోయిన విషయాన్ని బ్యాంకుకు అధికారికంగా తెలియజేయడం చాలా ముఖ్యం. దీంతో మీ ఫిర్యాదును రికార్డుల్లో నమోదు చేయడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా తదుపరి ప్రక్రియలో మీకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బ్యాంక్ సిబ్బంది గైడ్ చేస్తారు. కొత్త రీప్లేస్‌మెంట్ కార్డ్ కోసం ప్రాసెస్ స్టార్ట్ చేయడానికి వాళ్లు హెల్ప్ చేస్తారు.

పాత కార్డ్ పూర్తిగా బ్లాక్ అయిన తర్వాత.. కొత్త క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. బ్యాంకులు పాత నంబర్‌తో కాకుండా, పూర్తి భద్రత కోసం సరికొత్త నంబర్, సీవీవీతో కొత్త కార్డును జారీ చేస్తాయి. కొత్త కార్డ్ కోర్టు అప్లై చేసిన కొన్ని రోజుల్లోనే ఈ కొత్త కార్డ్ మీ ఇంటికి డెలివరీ చేయబడుతుంది.

**కొత్త కార్డ్ వచ్చినా ఇవి గమనించండి..**

కార్డ్ బ్లాక్ చేసి కొత్తది తీసుకున్నంత మాత్రాన మీ బాధ్యత తీరిపోలేదు. భద్రత కోసం మీ క్రెడిట్ స్కోర్ లేదా క్రెడిట్ రిపోర్టును క్రమం తప్పకుండా చెక్ చేస్తూ ఉండాలి. మీ కార్డ్ వివరాలను ఉపయోగించి ఎవరైనా భవిష్యత్తులో మోసాలకు పాల్పడినా లేదా ఆలస్యంగా ఏవైనా తప్పుడు ఎంట్రీలు జరిగినా క్రెడిట్ రిపోర్ట్ ద్వారా సులభంగా పట్టుకోవచ్చు. సమయానికి స్పందించి మీ ఆర్థిక భద్రతను కాపాడుకోవచ్చు.

# సెబీ ముందుకు జియో మెగా ఐపీఓ: అంబానీ కీలక ప్రకటన.. మార్కెట్లోకి 27 కోట్ల కొత్త షేర్లు




దేశ కార్పొరేట్ చరిత్రలోనే అత్యంత భారీ ఐపీఓకి తెరలేచింది రిలయన్స్ ఇండస్ట్రీస్. దేశీయ టెలికాం దిగ్గజం 'జియో ప్లాట్‌ఫార్మ్స్ లిమిటెడ్' పబ్లిక్ ఇష్యూకి వెళ్లేందుకు రిలయన్స్ బోర్డు అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ మెగా ఐపీఓ ద్వారా రూ.10 ఫేస్ వ్యాల్యూ కలిగిన 27 కోట్ల కొత్త షేర్లను మార్కెట్లోకి విడుదల చేయనున్నారు. సెబీ దగ్గర (జూన్ 19)ఇవాళే ప్రాస్పెక్టస్( దాఖలు చేయనున్నట్లు ముఖేష్ అంబానీ ప్రకటించారు. రిలయన్స్ 49వ వార్షిక ఏజీఎంలో ముఖేష్ అంబానీ మాట్లాడుతూ.. ధీరూభాయ్ అంబానీ వారసత్వాన్ని తాను ముందుకు తీసుకెళ్లినట్లే.. జియో ఐపీఓ ప్రక్రియను ఆకాష్, ఇషా, అనంత్ అంబానీలు విజయవంతంగా నడిపిస్తున్నారని తెలిపారు. ఈ ఐపీఓ ద్వారా ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థలను, గ్లోబల్ వాల్యూను భారత్ సృష్టించగలదని ప్రపంచానికి నిరూపిస్తామన్నారు. 10 ఏళ్ల క్రితం డేటా ఖరీదైన సమయంలో ఉచిత వాయిస్ కాల్స్, చౌకైన హై-స్పీడ్ డేటాతో జియో డిజిటల్ విప్లవాన్ని తెచ్చిందని, ఇప్పుడు జియో తన తర్వాతి పెద్ద మిషన్‌కు సిద్ధమవుతోందని అన్నారు. జియో ఐపీఓ విలువ దాదాపు రూ.35వేల కోట్లకు పైగా ఉండవచ్చని అంచనా. జెఫెరీస్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ అంచనా ప్రకారం రిలయన్స్ జియో మార్కెట్ విలువ ఏకంగా 180 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుతం 52.4 కోట్ల మంది వినియోగదారులతో జియో దేశంలోనే అతిపెద్ద డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌గా నిలిచింది. చైనా తర్వాత ఒకే ఒక టెలికాం కంపెనీ నిర్వహిస్తున్న అతిపెద్ద 5+ నెట్‌వర్క్ జియోనే కావడం ఇక్కడ విశేషం.జియో 5+ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 27 కోట్లకు చేరిందని ఆకాష్ అంబానీ తెలిపారు. గడిచిన ఏడాదిలోనే 7.7 కోట్ల మంది కొత్తగా 5+ నెట్‌వర్క్‌లోకి వచ్చారని వెల్లడించారు. 2030 నాటికి వినియోగదారులందరినీ 5+కి మార్చడమే జియో లక్ష్యమన్నారు. అలాగే జియో ఎయిర్‌ఫైబర్ ద్వారా ఇప్పటికే కోటి 30 లక్షల ఇళ్లకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ ఇచ్చారు. ప్రతిరోజూ దాదాపు 60వేల కొత్త ఇళ్లు జియో ఎయిర్‌ఫైబర్ నెట్‌వర్క్‌లో చేరుతున్నాయి. దీనితో పాటు వినియోగదారులకు స్మార్ట్ ఎక్స్‌పీరియన్స్ అందించడానికి ఏఐ సాంకేతికతను జియో వేగంగా జోడిస్తోంది.

నేలపైనే కాకుండా, ఇప్పుడు ఆకాశం నుండి కూడా భారత్‌ను కనెక్ట్ చేసేందుకు జియో సిద్ధమైంది. ఇందులో

భాగంగా సొంతంగా 'లో ఎర్త్ ఆర్బిట్' శాటిలైట్ కాన్స్టెలేషన్‌ను అభివృద్ధి చేయాలని జియో ప్లాన్ చేస్తోంది. ఒకవిధంగా ఇది స్టార్ లింక్ మాదిరిగా పనిచేసే వ్యవస్థ అనమాట. సరిహద్దు ప్రాంతాలు, గిరిజన గ్రామాలు, ద్వీపాలకు శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించడానికి దేశీయంగా గ్రౌండ్ స్టేషన్ మౌలిక సదుపాయాలను జియో నిర్మిస్తోంది. భూమిపై సృష్టించిన డిజిటల్ సంచలనాన్ని ఇకపై అంతరిక్షంలోనూ రిపీట్ చేసేందుకు జియో అడుగులు వేస్తోంది.

## హైదరాబాద్‌లో పోర్షే హంగామా.. దేశంలోనే అతిపెద్ద లగ్జరీ షోరూం ఏర్పాటు




ప్రముఖ లగ్జరీ కార్ల బ్రాండ్ 'పోర్షే ఇండియా'.. ఈవీఎం ప్రీమియం కార్స్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో సరికొత్త షోరూమ్‌ను అధికారికంగా ప్రారంభించింది. నగరంలో పోర్షే బ్రాండ్‌కు ఇది రెండవ సేల్స్ పాయింట్. సుమారు 2,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన పోర్షే సెంటర్ హైదరాబాద్.. దేశంలోనే అత్యంత భారీ ఫెసిలిటీగా రికార్డు సృష్టించింది. ఇక్కడ సేల్స్, సర్వీస్, స్పేర్ పార్ట్స్ సేవలు అన్నీ ఒకే చోట లభిస్తాయి.

హైదరాబాద్‌లోని ప్రముఖ బిజినెస్ డిస్ట్రిక్ట్‌కు అత్యంత సమీపంలో ఈ కేంద్రాన్ని వ్యూహాత్మకంగా ఏర్పాటు చేశారు. బెంగళూరు, చెన్నై తర్వాత సేల్స్, సర్వీస్, స్పేర్ పార్ట్స్ కలిపి ఉన్న మూడవ కంబైన్డ్ ఫెసిలిటీ ఇదే. అధునాతన డెస్టినేషన్ పోర్షే షోరూమ్ డిజైన్ కాన్సెప్ట్‌తో దీనిని రూపొందించారు. ఇది కార్ల ప్రియులకు కేవలం అనుభవాన్ని మాత్రమే కాకుండా.. ఒక లగ్జరీ లైఫ్‌స్టైల్ వాతావరణాన్ని అందిస్తుంది.

ఈ సందర్భంగా పోర్షే ఇండియా హెడ్ అశుతోష్ దీక్షిత్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో వ్యాపార రంగం, లగ్జరీ మైండ్‌సెట్ వేగంగా ఎదుగుతున్నాయని, అందుకే తమ పూర్తి సేవలను ఇక్కడ విస్తరిస్తున్నట్లు చెప్పారు. గత పదేళ్లకు పైగా పోర్షే భాగస్వామిగా ఉన్న ఈవీఎం ప్రీమియం కార్స్ డీలర్ ప్రిన్సిపల్ సాబు జానీ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి టెక్నికల్ నైపుణ్యంతో హైదరాబాద్ కస్టమర్లకు బెస్ట్ సర్వీస్ అందిస్తామన్నారు.

## 60 సెకన్లలోనే ఫుల్ బాడీ స్కానింగ్.. 'మిడ్‌జర్నీ' సంచలన ఆవిష్కరణ!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఇమేజ్ జనరేషన్ టూల్స్‌తో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన 'మిడ్‌జర్నీ' సంస్థ, వైద్యరంగంలోకి సంచలన రీతిలో ప్రవేశించింది. కేవలం 60 సెకన్ల వ్యవధిలో పూర్తి శరీరాన్ని స్కాన్ చేసి, అంతర్గత అవయవాల చిత్రాలను అత్యంత స్పష్టంగా అందించే వినూత్న 'ఫుల్ బాడీ అల్ట్రాసౌండ్ స్కానర్'ను అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 'మిడ్‌జర్నీ మెడికల్' అనే విభాగాన్ని సైతం ఆ సంస్థ ప్రారంభించింది.'అల్ట్రాసోనిక్ సీటీ' లేదా 'మిడ్‌జర్నీ స్కానర్'గా పిలిచే ఈ పరికరాన్ని వినియోగించే విధానం చాలా వైవిధ్యంగా ఉంటుంది. ఒక స్పా తరహా వాతావరణంలో, నీటితో నిండిన చిన్న కొలనులో వ్యక్తిని ఉంచి ఈ స్కానింగ్ నిర్వహిస్తారు. ఆ కొలను చుట్టూ అమర్చిన లక్షలాది సూక్ష్మ అల్ట్రాసౌండ్ సెన్సర్లు పంపే శబ్ద తరంగాలు.. శరీరంలోని కండరాలు, అవయవాలు, ఎముకల 3ఐ మ్యాప్‌ను సిద్ధం చేస్తాయి. ఎంఆర్ఐ లేదా సీటీ స్కాన్‌ల తరహాలో రేడియేషన్ లేదా శక్తివంతమైన అయస్కాంత క్షేత్రాల అవసరం లేకుండానే ఈ పరికరం పనిచేయడం విశేషం.

భవిష్యత్తులో ఆరోగ్య పరీక్షలను మరింత సరళతరం చేయడమే తమ లక్ష్యమని మిడ్ జర్నీ వ్యవస్థాపకుడు, సీఈఓ డేవిడ్ హోల్జ్ పేర్కొన్నారు. ఈ స్కానర్ ద్వారా లభించే చిత్రాలు ఎంఆర్ఐ ఫలితాలతో సమానమైన స్పష్టతను కలిగి ఉంటాయని, పైగా వంద రెట్లు వేగంగా ఫలితాలను అందిస్తాయని ఆయన వివరించారు. ప్రాథమిక దశలో ఈ స్కానర్లను వెల్‌నెస్, బాడీ కంపోజిషన్ మ్యాపింగ్ కోసం వినియోగించనున్నారు. 2027 నాటికి శాన్ ఫ్రాన్సిస్కోలో తొలి 'మిడ్‌జర్నీ స్పా'ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ వెల్లడించింది.ఈ సరికొత్త సాంకేతికతపై వైద్య నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నప్పటికీ, కొన్ని పరిమితులను ప్రస్తావిస్తున్నారు. సాధారణ ఆరోగ్య పరీక్షలకు ఈ పరికరం ఉపయుక్తంగా ఉన్నప్పటికీ, మెదడు వంటి సున్నిత భాగాల స్కానింగ్‌లో ఎంఆర్ఐ స్థాయిని ఇది అందుకోలేకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు.అలాగే, పూర్తి శరీర స్కానింగ్‌లో తప్పుడు ఫలితాలు వచ్చే అవకాశం ఉందని, దీనివల్ల రోగుల్లో అనవసర ఆందోళన కలగడమే కాకుండా అదనపు పరీక్షల భారం పడుతుందని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సాంకేతికత పరిశోధనా దశలోనే ఉంది. దీనిని రోగ నిర్ధారణ ప్రక్రియల్లో అధికారికంగా వినియోగించాలంటే ఎఫ్‌డీఏ వంటి నియంత్రణ సంస్థల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాల్సి ఉంటుంది.

## ఉద్యోగులకు డబుల్ ధమాకా: పీఎఫ్ ఖాతాల్లోకి వడ్డీ డబ్బులు.. ఇకపై UPI, ATM ద్వారా కూడా విత్‌డ్రా!

దాదాపు 7.8 కోట్లకు పైగా ఉన్న ఈపీఎఫ్ఓ సబ్ స్క్రయిబర్స్ కోసం కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే వార్త చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి పీఎఫ్ డిపాజిట్లపై 8.25% వడ్డీ ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనితో పాటు జూన్ చివరిలోగా 'ఝూఖీూ 2.0' అనే కొత్త డిజిటల్ వ్యవస్థను తీసుకురాబోతోంది. దీని ద్వారా భవిష్యత్తులో ఏటీఎం లేదా యూపీఐ ద్వారా కూడా ఈజీగా డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చు.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవియా నేతృత్వంలోని బోర్డు ప్రతిపాదించిన 8.25% వడ్డీ రేటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నెల చివరి నాటికి దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ రానుంది. సమాచారం ప్రకారం.. ఈ జూన్ నెలలోనే ఉద్యోగుల అకౌంట్లో వడ్డీ డబ్బులు జమ కావడం ప్రారంభమవుతుంది. కొత్త డిజిటల్ సిస్టమ్ వల్ల గతంలో కంటే చాలా వేగంగా మీ అకౌంట్లలో వడ్డీ డబ్బులు చేరుతాయి. ఉద్యోగులకు వరుసగా మూడో ఏడాది కూడా 8.25% వడ్డీ రావడం విశేషం.

**ఏటీఎం, యూపీఐ ద్వారా డబ్బుల విత్‌డ్రా**

పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకోవడం ఇకపై మరింత ఈజీ కాబోతోంది. జూన్ చివరిలో ప్రారంభం కానున్న 'ఝూఖీూ 2.0'లో భాగంగా.. మీ పీఎఫ్ డబ్బుల్లో 75% వరకు నేరుగా ఏటీఎం లేదా యూపీఐ ద్వారా మీ బ్యాంక్ అకౌంట్లోకి విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ సదుపాయం 'భీమ్ యాప్' ద్వారా అందుబాటులోకి వస్తుంది.

# ...సారీ టీచర్!

ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి అడుగుపెడుతూ.. పాఠ్యపుస్తకాలు, పాఠ్య ప్రణాళికలే తీసుకొస్తాడనుకుంటే పొరబాటు. వాస్తవంలో -టీచర్లు భుజాలపై ఎన్నో అంచనాల భారం మోస్తూ తరగతి గదిలోకి వస్తారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వ్యక్తిగత శ్రద్ధ కావాలని కోరుకుంటారు. పాఠశాల యాజమాన్యాలు అకడమిక్ శ్రేష్ఠత, క్రమశిక్షణ, వినూత్న బోధన, కొలవగలిగే ఫలితాలు ఆశిస్తాయి. సమన్వయకర్తలు పాఠ్యాంశాల అమలు, మూల్యాంకన వేళాపట్టీలు, నిబంధనల పాటింపుపై దృష్టిపెడతారు. విద్యాధికారులు నిర్దేశిత విధానాలు, మార్గదర్శకాల అనుసరణ కోరుకుంటారు. సమాజం మొత్తం బాధ్యతాయుతమైన, విలువలతో కూడిన పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యతను ఉపాధ్యాయుడిపైనే నెట్టేస్తుంది. ఇవన్నీ చాలదన్నట్టు విద్యార్థులు తమ విద్య ఆసక్తికరంగా, వ్యక్తిగతీకరించబడి, అర్థవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తారు. ఇన్ని వైపులనుంచి వస్తున్న అంచనాల మధ్య నలుగుతూ, సమర్థంగా, స్ఫూర్తిదాయకంగా, భావోద్వేగపరంగా పూర్తిగా ఉండాలని తపిస్తూ ఆధునిక ఉపాధ్యాయుడు పనిచేస్తున్నాడు. విద్యావ్యవస్థ గురించి జరిగే చర్చలన్నీ విద్యార్థులు, మౌలిక సదుపాయాలు, సాంకేతికత, పాఠ్యప్రణాళిక సంస్కరణల చుట్టూనే తిరుగుతాయి. కానీ ఒక కీలకమైన ప్రశ్న ఎప్పటికీ సమాధానం లేకుండా మిగిలిపోతోంది. అది -టీచర్లను పట్టించుకునేదెవరు? భారతదేశంలో జాతీయ విద్యా విధానం 2020 ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి, శ్రేయస్సు గురించి మాట్లాడింది. అయినప్పటికీ అమలు స్థాయిలో ఉపాధ్యాయుల మానసిక ఆరోగ్యం, వృత్తి సంతృప్తి, పని-జీవన సమతుల్యత వంటి అంశాలు ఇంకా తగిన దృష్టి పొందడం లేదు. గురువుకు ఉండాల్సిన గౌరవం మాటలతో ఇస్తున్నాం కానీ పనితీరు, మద్దతు, వ్యవస్థతో ఆ గౌరవాన్ని ఆచరణలో చూపించడం లేదు.


టీచర్ పని -చివరి గంట మోగడంతో అయిపోదు. పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేయడం, మూల్యాంకనాలు నిర్వహించడం, నివేదికలు రాయడం, సమావేశాలలో పాల్గొనడం, తల్లిదండ్రులతో సంప్రదింపులు జరపడం.. ఇవన్నీ పాఠశాల గంటలు ముగిసిన తర్వాతా కొనసాగుతాయి. వాస్తవంలో డిజిటల్ నివేదికలు, ఆన్‌లైన్ పోర్టల్‌లు, వాట్సాప్ సమూహాలు, ఈమెయిల్ సందేశాలు, ఎల్ఎంఎస్ పద్ధతులు టీచర్ల పని వేళలను పెంచాయి. యునెస్కో 2023 నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయులు వారానికి సగటున 47 గంటలకు పైగా పనిచేస్తున్నారు. వీటిలో అర్ధరాత్రి తర్వాత కూడా సాగే పాఠ్య పూర్వక తయారీ, మూల్యాంకన పని ఉంటున్నాయి. భారతదేశంలో ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల్లో గణనీయమైన శాతం వృత్తి అలసట, ఒత్తిడి, మానసిక ఒంటరితనం అనుభవిస్తున్నారని పలు అధ్యయనాలు వెల్లడించాయి.

విద్యావ్యవస్థలో ప్రతి అంచెలోనూ ఒత్తిడి ఉంది. ప్రధానోపాధ్యాయులు యాజమాన్యాలకు, నియంత్రణ సంస్థలకు, తల్లిదండ్రులకు జవాబుదారీగా ఉండాలి. సమన్వయకర్తలు, విభాగాధ్యక్షులు పాఠ్యాంశ అమలు నిర్వహించడంతోపాటు, మూల్యాంకన నిర్వహణ, ఉపాధ్యాయులకు మద్దతు, తల్లిదండ్రుల ఫిర్యాదులు, విధాన సూత్రాలను తరగతి గది పద్ధతులుగా మార్చడం వంటి అనేక బాధ్యతలు మోస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యా నాయకత్వం కేవలం గడువులు, నివేదికలు, పనితీరు డేటా పర్యవేక్షణకే పరిమితం కాకూడదు. నిజమైన విద్యా నాయకులు కేవలం పర్యవేక్షకులు కాదు. వారు సులభకారులు, మార్గదర్శకులు, ఉపాధ్యాయుల తరపున నిలబడే న్యాయవాదులు. ఉపాధ్యాయుల శ్రేయస్సు విద్యార్థుల నేర్చుకోవడాన్ని నేరుగా ప్రభావితం చేస్తుందని అర్థం చేసుకున్న పాఠశాలలే నిజంగా బలమైనవి. నమ్మకంతో, మద్దతుతో, విలువతో జీవించే టీచర్లే విశ్వాసంతో, సృజనాత్మకంగా, నిబద్ధతగా బోధిస్తారు. ఇది కేవలం సిద్ధాంతం కాదు -ఫిన్‌లాండ్, సింగపూర్ వంటి విద్యారంగంలో అగ్రభాగాన ఉన్న దేశాలు ఇది చాటి చెప్పాయి. ఫిన్‌లాండ్‌లో ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనది. అక్కడ ఉపాధ్యాయుల శ్రేయస్సు, స్వాతంత్ర్యం, వృత్తి అభివృద్ధిపై పెట్టుబడి పెట్టడం వల్లనే ఆ దేశం పీసా ర్యాంకింగ్‌లో సదా అగ్రస్థానంలో ఉంటోంది.

సమాజం ఉపాధ్యాయులు ఒత్తిడిని తట్టుకుని, సృజనాత్మకతను నింపి, భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దాలని ఆశిస్తుంది. కానీ వారి సొంత శ్రేయస్సును విస్మరిస్తుంది.

## సంపాదకీయం

పెరుగుతున్న పరిపాలనా భారంతో నలిగే టీచర్లకు వృత్తిపరమైన, మానసికమైన ఎదుగుదలకు అవసరమైన మద్దతు చాలా పరిమితం. నిరాశ, వృత్తి అలసట, ఉపాధ్యాయ వృత్తి వదిలిపెట్టే ధోరణి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. అమెరికాలో 2023-24 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయ కొరత తీవ్రంగా మారింది. వేలాది టీచర్లు వృత్తి వదిలిపెట్టారు. మన దేశంలోనూ గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఉపాధ్యాయ పదవులు ఖాళీగా ఉండటం, నగర పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడు అనేక సబ్జెక్టులు బోధించాల్సిన పరిస్థితి నిజంగా ఆందోళనకరం. ఉపాధ్యాయుల మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సహాయక కార్యక్రమాలు, క్రమానుగత సలహా సేవలు, పని వేళల నిర్వహణ, సహోద్యోగ సమూహాలు ఇప్పుడు ఏ పాఠశాలలోనైనా అవసరం. పాఠశాల విజయాన్ని కేవలం పరీక్షా ఫలితాలతో కొలవడం ఆపి, ఉపాధ్యాయుల సంతృప్తి, వృత్తిలో కొనసాగే ఉద్దేశం, పని వాతావరణ నాణ్యత వంటి సూచికలతో కొలవాల్సిన తరుణమిది. పాఠశాల వార్షిక నివేదికలో అకడమిక్ ఫలితాలతోపాటు టీచర్ శ్రేయస్సు సూచికలు చేర్చాలి. టీచర్లకు మానసిక ఆరోగ్య మద్దతు అందించడాన్ని అవసరంగా చూడాలి. జాతీయ విద్యా విధానం 2020 పేర్కొన్న ఉపాధ్యాయ సంప్రదాయ అభివృద్ధి కార్యక్రమాలను నిజంగా అమలు చేయాలి. తల్లిదండ్రులు, సమాజం కూడా ఉపాధ్యాయులను వ్యతిరేకించే బదులు వారికి వెన్నుదన్నుగా నిలవాలి. చివరికి విద్యా వ్యవస్థ ఒక సత్యాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చింది. టీచర్లు అపరిమితమైన ఒత్తిడిని భరించడానికి రూపొందించబడిన యంత్రాలు కాదు. వాళ్లు మనుషులు. స్వప్నాలు, సంవేదనలు, అలసటలు ఉన్న మనుషులు. విద్యార్థులు వికసించాలంటే.. తరగతి గది ముందు నిలబడే గురువులను పోషించాలి, రక్షించాలి, గౌరవించాలి. విద్య యొక్క నిజమైన పునాది పాఠ్యపుస్తకాలు కాదు -అంకితభావంతో, ఆత్మవిశ్వాసంతో నిలబడే ఉపాధ్యాయుడే. ఆ పునాది బలంగా ఉంటేనే విద్యావ్యవస్థ అనే భవనం సుస్థిరంగా నిలబడుతుంది!!



# గాయమే గురువు

### -హెమింగ్వే జీవిత సత్యం

మనసుకు హత్తుకునే సూక్తులు కేవలం ఊహల్లోంచి రావు, జీవితంలో ఎదుర్కొన్న తీవ్రమైన గాయాలనుంచి, వాస్తవ అనుభవాల నుంచి పుడతాయి. ఇరవయ్యో శతాబ్దపు అగ్రగామి అమెరికన్ రచయిత, జర్నలిస్ట్ ఎర్నెస్ట్ హెమింగ్వే చెప్పిన ప్రసిద్ధ సూక్తి నేటికీ ప్రపంచవ్యాప్తంగా ఎందరినో ఆలోచింపజేస్తోంది. యుద్ధరంగంలో నేరుగా పాల్గొని, మృత్యువు అంచుల్లోకి వెళ్లొచ్చిన హెమింగ్వే మానవ జీవితంలోని సున్నితత్వాన్ని ఆవిష్కరించారు. యువకుడిగా యుద్ధానికి వెళ్లినప్పుడు తనకు చావు లేదనే భ్రమలో ఉంటామని, కానీ మొట్టమొదటిసారి తీవ్రంగా గాయపడినప్పుడు ఆ భ్రమ తొలగిపోతుందని, అది తనకూ జరగొచ్చని అర్థమవుతుందని ఆయన చెప్పారు. ఈ మాటల వెనుక ఉన్న లోతైన జీవన సత్యం ఈ నాటికీ ప్రాసంగికంగా ఉంది.

ప్రాణాంతక అనుభవాలు మనిషి ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేస్తాయని హెమింగ్వే స్పష్టం చేశారు. మరణం ఎవరికైనా సంభవించవచ్చనే సత్యాన్ని ఇది గుర్తుచేస్తుంది. ఈ సూక్తి కేవలం యుద్ధానికే పరిమితం కాదు -సాధారణ జీవితానికి కూడా అన్వయమవుతుంది. ఏదైనా కష్టం, అనారోగ్యం లేదా ప్రమాదం ఎదురయ్యే వరకు చాలామంది తమకు ఏమీ కాదులే అనే భావిస్తుంటారు. అలాంటి కఠిన పరిస్థితులు ఎదురైనప్పుడే మనిషిలో పరిణతి, వివేకం పెరుగుతాయి. ఈ మాటలు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ అనుభవపూర్వకంగా అర్థమవుతాయి. వయసులో ఉన్నప్పుడు ఎవరైనా తాము శక్తిమంతులమని, తమకు ఏమీ కాదని భావిస్తారు. భవిష్యత్తు గురించి లేదా మరణం గురించి ఆలోచించరు. కానీ వాస్తవాలు ఎప్పుడైనా ఆ నమ్మకాలను సవాలు చేస్తాయని హెమింగ్వే మాటలు గుర్తుచేస్తాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటలీలో తీవ్రంగా గాయపడిన హెమింగ్వే స్వంత అనుభవాల నుంచే ఈ విషయాలు చెప్పారు. అందుకే ఆయన మాటల్లో అంతటి ప్రామాణికత, భావోద్వేగ సత్యం కనిపిస్తాయి.

హెమింగ్వే చెప్పిన జీవిత సత్యాన్ని మన దైనందిన జీవితంలో అనేక విధాలుగా అన్వయించుకోవచ్చు. జీవితాన్ని, సమయాన్ని ఎల్లప్పుడూ గౌరవించాలి. దేనినీ తేలికగా తీసుకోకూడదు. ప్రతి చర్యకూ ఫలితాలు, ప్రమాదాలు ఉంటాయని గ్రహించాలి. కష్టాల్లో ఉన్నవారి పట్ల మానవత్వంతో, సానుభూతితో వ్యవహరించాలి. అంతా సవ్యంగానే జరుగుతుందని నిర్లక్ష్యంగా కూర్చోకుండా, కష్టాలను ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. ధైర్యంగా జీవించాలి, కానీ బాధ్యతారాహిత్యంగా మాత్రం ప్రవర్తించకూడదు. విలువైన బంధాలను, అనుభవాలను కాపాడుకోవాలి. కఠిన పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పరిపక్వంగా ఎదగాలి.

ఎర్నెస్ట్ హెమింగ్వే ఎవరు?

ఎర్నెస్ట్ హెమింగ్వే 1899 జూలై 21న అమెరికాలోని ఓక్ పార్క్‌లో జన్మించారు. ఆయన తండ్రి వైద్యుడు, తల్లి మ్యూజిక్ టీచర్. పాఠశాల రోజులనుంచే రాయడంపై అభిరుచి పెంచుకున్న హెమింగ్వే కళాశాల చదువులకు వెళ్లకుండా 'కాన్సాస్ సిటీ స్టార్' పత్రికలో రిపోర్టర్‌గా జీవితాన్ని ప్రారంభించారు. మొదటి ప్రపంచ యుద్ధంలో అంబులెన్స్ డ్రైవర్‌గా పొందిన అనుభవాలు ఆయన సాహిత్య ప్రస్థానాన్ని లోతుగా ప్రభావితం చేశాయి. ఇరవయ్యో శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన రచయితలలో ఒకరిగా నిలిచిన ఆయన 1954లో నోబెల్ సాహిత్య బహుమతిని అందుకున్నారు. 'ది ఓల్డ్ మ్యాన్ అండ్ ది సీ', 'ఏ ఫేర్‌వెల్ టు ఆర్మ్స్', 'ఫర్ హూమ్ ది బెల్ టోల్స్', 'ది సన్ ఆల్సో రైజెస్', 'టు హేవ్ అండ్ హేవ్ నాట్' వంటి కాలజయి రచనలు ఆయన కలం నుంచి జాలువారాయి. ధైర్యం, కష్టం, ప్రేమ, యుద్ధం, మానవ ఉనికి వంటి కఠిన వాస్తవాల చుట్టూ ఆయన రచనలు సాగాయి. 1961 జూలై 2న కన్నుమూసిన హెమింగ్వే ప్రపంచ సాహిత్యంలో చెరిపివేయలేని ముద్ర వేశారు. ఆయన మాటలు, రచనలు నేటికీ లక్షల మంది జీవితాలను ప్రేరేపిస్తూనే ఉన్నాయి --- ఎందుకంటే అవి అనుభవం నుంచి పుట్టిన సత్యాలు.

# 'శాంతి'నెత్తిన త్రి'శూలం!




మధ్యప్రాచ్యంలో దశాబ్దాల ఉద్రిక్తతలు 2026లో అగ్నిగుండమయ్యాయి. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో ప్రారంభమైన యుద్ధం ఇరాన్ అత్యున్నత నాయకత్వాన్ని మట్టుపెట్టింది. దేశ సైనిక మౌలిక సదుపాయాలను శిథిలం చేసింది. ప్రతిగా ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసేసి ప్రపంచ వాణిజ్యాన్ని స్తంభింపజేసింది. వేలాది మరణాలు, ఇంధన ధరల మంటలు, ఆహార కొరత వంటి తీవ్ర పరిణామాలకు దారితీసిన యుద్ధాన్ని ముగించేందుకు పాకిస్తాన్ మధ్యవర్తిత్వంలో ఏప్రిల్ 8న తొలి యుద్ధవిరమణ కుదిరింది. వారాల తరబడి జరిగిన చర్చల తర్వాత జూన్ 15నాటికి 14 పేరాల అవగాహనా ఒప్పందం రూపుదిద్దుకుంది. అమెరికా నావికాదళ దిగ్బంధాన్ని తొలగించడం, హార్మూజ్ జలసంధి పునరుద్ధరణ, ఆంక్షల ఎత్తివేత, ఇరాన్ పునర్నిర్మాణానికి 300 బిలియన్ డాలర్ల నిధి ఏర్పాటువంటి కీలకమైన అంశాలు ఇందులో చోటుచేసుకున్నాయి. ట్రంప్-పెజెష్కియాన్ సంతకాలతో 60 రోజుల గడువులో తుది ఒప్పందం కుదుర్చుకోవడానికి మార్గం సుగమమైంది. అయితే స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన సంతకాల కార్యక్రమం వాయిదా పడింది. ఈ ప్రాథమిక ఒప్పందం తుది పరిష్కారం కాదని, ఒప్పందం విఫలమైతే మళ్లీ బాంబుల దాడికి దిగుతానని ట్రంప్ హెచ్చరించారు. అమెరికాపై అపనమ్మకం అలానే ఉందని, వేలు ఎప్పుడూ ట్రిగ్గర్‌పైనే ఉంటుందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ గాలిబాఫ్ స్పష్టం చేశారు. శాంతి సాధనకు ఎంతో దూరం వెళ్లినట్టు కనిపించినా, ఒప్పందాన్ని ప్రమాదంలో పడేసేందుకు మూడు శూలాలు ముంగిటే ఉన్నాయి.

మొదటి సవాలు -లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యలు. అవగాహనా ఒప్పందంలో లెబనాన్ ప్రాంతీయ సమగ్రతకు భరోసా దొరికింది. మధ్యవర్తి పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ కూడా అన్ని రంగాల్లో సైనిక చర్యలు తక్షణమే నిలిపివేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయని ప్రకటించారు. అయినప్పటికీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపలేదు. నబాతియా అల్-ఫౌకా, క్ఫార్ టెబ్నిట్ శివార్లపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు దాడులు కొనసాగించాయి. లెబనాన్ భూభాగం నుంచి ఇజ్రాయెల్ సైన్యాన్ని ఉపసంహరించుకోవాలనే షరతు ఒప్పందంలో లేదని, ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ హక్కు ఉంటుందని అమెరికా అధికారులు చెప్తున్నారు. కానీ లెబనాన్‌లో యుద్ధం ముగించడం తుది ఒప్పందంలో విడదీయరాని భాగమని ఇరాన్ స్పష్టమైన వైఖరి తీసుకుంది. ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా కూడా ఇదే పట్టుదలతో ఉంది. తదుపరి చర్చల దశలో లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ పూర్తి ఉపసంహరణ డిమాండ్ చేస్తామని హిజ్బుల్లా స్పష్టం చేసింది. లెబనాన్‌లో తమ సైన్యం ఎంతకాలం ఉంటుందనే దానికి కాలపరిమితి లేదని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ నిక్కచ్చిగా అన్నారు. బ్రిటన్‌కు చెందిన రాయల్ యునైటెడ్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్ నిపుణుడు డాక్టర్ హెలియర్ ఇజ్రాయెల్ సైనిక దూకుడు శాంతి ప్రయత్నాలకు అతిపెద్ద ముప్పుగా పేర్కొన్నారు. లెబనాన్‌లో 3,700 మందికి పైగా మరణించగా, పది లక్షల మంది నిర్వాసితులయ్యారు. ఆ గాయాలు మానకముందే మళ్లీ దాడులు జరగడం శాంతి ప్రక్రియకు తీవ్రమైన దెబ్బ.

రెండో సవాలు -ఇరాన్ అణు కార్యక్రమం. ఇరాన్ వద్ద ఉన్న అత్యధిక స్థాయిలో శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఏం చేయాలనే విషయంలో కేవలం 60 రోజుల గడువు ఇవ్వడం జరిగింది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ గత ఏడాది నాటి నివేదిక ప్రకారం ఇరాన్ 60 శాతం స్వచ్ఛతతో సుమారు 400 కిలోల యురేనియంను సేకరించింది. అణ్వాయుధ తయారీకి దాదాపు 90 శాతం స్వచ్ఛత అవసరం. తమ కార్యక్రమం కేవలం శాంతియుత అవసరాల కోసమేనని టెహ్రాన్ మొదటి నుంచి చెబుతోంది. ఒప్పందంలోనూ అణ్వాయుధాలు తయారు చేయబోమని పునరుద్ఘాటించింది. కానీ అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఆ హామీలపై నమ్మకం లేదు. శుద్ధి చేసిన యురేనియంను అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలో 'డౌన్‌బ్లెండ్' చేయడానికి ఇరుపక్షాలు సూత్రప్రాయంగా అంగీకరించాయి. 2015లో ఒబామా హయాంలో కుదిరిన అణు ఒప్పందం ప్రకారం ఇరాన్ యురేనియం శుద్ధిని 3.67 శాతానికి పరిమితం చేసింది. కానీ 2018లో ట్రంప్ ఆ ఒప్పందం నుంచి వైదొలిగిన తర్వాత ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని భారీగా విస్తరించింది. చరిత్ర పాఠాన్ని మరచిపోకుండా ఇరాన్ ఇప్పుడు జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. ఒప్పందం విఫలమై మళ్లీ అణుస్థాయి శుద్ధి ప్రారంభమైతే అమెరికా సైనిక చర్యలకు దిగుతుందని అమెరికా రక్షణ మంత్రి కార్యాలయ నిపుణులు తెలిపారు. ఈ 60 రోజుల గడువులో అణు సమస్యకు పరిష్కారం కనుగొనడం నిజంగానే భగీరథ ప్రయత్నమే. ఎందుకంటే 2015 ఒప్పందానికి సంవత్సరాల కాలం పట్టింది మరి!

మూడో సవాలు -హార్మూజ్ జలసంధి నిర్వహణ. యుద్ధ కాలంలో ఇరాన్ ప్రభావవంతంగా మూసేసిన ఈ జలసంధి గుండా యుద్ధానికి ముందు ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలో దాదాపు 20 శాతం సాగేది. ఒప్పందం సంతకాల తర్వాత జలమార్గం తిరిగి తెరుచుకుంటుందని, మందుపాతరల తొలగింపువంటి సాంకేతిక అడ్డంకులు తొలగిన తర్వాత 30 రోజుల్లోగా పూర్తి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఒప్పందంలో పేర్కొన్నారు. తొలి 60 రోజుల వరకు ఎలాంటి రుసుము వసూలు ఉండదని కూడా స్పష్టం చేశారు. అయితే జలసంధి నిర్వహణలో మరింత పెద్ద పాత్ర కావాలని, నౌకల నుంచి సర్వీస్ ఫీజు వసూలు చేస్తామని ఇరాన్ సంకేతాలిచ్చింది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం మార్గం గుండా ప్రయాణానికి రుసుము వసూలు చేయడానికి అనుమతి లేదు. జలసంధిలో ఇరాన్ అమర్చిన మందుపాతరలను తొలగించడానికి వారాలనుంచి నెలల సమయం పట్టొచ్చని అమెరికా నేవీ రిటైర్డ్ రియర్ అడ్మిరల్ మార్క్ మోంట్‌గోమరీ హెచ్చరించారు. యుద్ధవిరమణ నిలకడగా కొనసాగుతుందనే నమ్మకం కలిగే వరకు నౌకాయాన సంస్థలు జాగ్రత్తగా ముందడుగు వేసే అవకాశం ఉందని నిపుణులు చెప్తున్నారు. ఇరాన్ రుసుము విధిస్తే సైనిక ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి కాబట్టి వివేకంతో వ్యవహరించాలన్నది ట్రంప్ హెచ్చరిక. ఒప్పందానికి వచ్చే చర్చల వెనుక ఉన్న అసలు సవాల్ ఏమిటంటే -దశాబ్దాల అపనమ్మకాన్ని 60 రోజుల్లో పరిష్కరించాలని కోరడం. అమెరికా-ఇరాన్ యుద్ధవిరమణ 60 రోజులు పొడిగింపు పొంది తుది ఒప్పందానికి మార్గం సుగమం చేసినప్పటికీ, అణు కార్యక్రమం అంశం ఇంకా పరిష్కారం కాలేదు. లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నంత కాలం ఇరాన్ పూర్తిగా నమ్మకంతో ముందడుగు వేయదు. అణు సమస్యకు స్పష్టమైన పరిష్కారం లేకుండా అమెరికా మళ్లీ సైనిక చర్యలకు దిగే ప్రమాదం పొంచి ఉంటుంది. హార్మూజ్ జలసంధి రుసుముల గొడవ మళ్లీ ఉద్రిక్తతలకు నాంది పాడే సూచనలున్నాయి. "ఈ అవగాహనా ఒప్పందం శాశ్వత పరిష్కారం కాదు, చర్చలకు ముసాయిదా మాత్రమే. అసలైన సవాలు ప్రారంభం కాలేదు. మూడు కీలక అంశాల్లో ఏ ఒక్కటి విఫలమైనా మొత్తం శాంతి ప్రక్రియ పటాపంచలవుతుంది. అందువల్ల రాబోయే 60 రోజులు మధ్యప్రాచ్యం భవిష్యత్తును నిర్ణయించే అత్యంత క్లిష్టమైన దశ అని చెప్పాలి. నిజమైన శాంతి సాధనకు మూడు శూలాలను దాటడం తప్పనిసరి!! ■




జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు నిజమైన స్నేహితులు ఎవరో తెలిసిపోతుంది. కొన్నిసార్లు ఎంతగానో నమ్మిన వారే పరాయివారితో చేతులు కలిపి ఎదురు తిరుగుతారు. అదే సమయంలో అంతగా పరిచయం లేనివారు, ఊహించని వ్యక్తులు కొండంత అండగా నిలబడతారు. ఇది జీవితం నేర్పించే అతి పెద్ద పాఠం. అందుకే సమస్యలు ఎదురైనప్పుడు 'నువ్వా-నేనా' అని తలపడే వారికంటే, 'మనిద్దరం కలిసి సమస్యను ఎదుర్కొందాం' అని పక్కన నిలబడే వ్యక్తులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. బంధాలు అహంకారంతో బలపడవు. అర్థంతో, ఆదరంతో మాత్రమే బలపడతాయి. ప్రతి చిన్న విషయానికీ వాదించుకోవడం వల్ల సంబంధాలు దెబ్బతింటాయి.

-మహాదేవ

వింతల్లో వింతలు

## చైనాలో వింత వాస్తు విన్యాసం




చైనాలోని కున్‌షాన్ నగరంలో ఉన్న "పిరమిడ్ ఆఫ్ కున్‌షాన్" ఒక అద్భుతమైన నివాస భవనం. హువాకియావో జిల్లాలో 2013లో నిర్మించిన ఈ 18 అంతస్తుల భవనం పిరమిడ్ ఆకారంలో కనిపిస్తుంది. రెండు వైపులా నిటారుగా ఉన్న గోడలు, మరో రెండు వైపులా 45 డిగ్రీల కోణంలో వాలుతూ ఉండే అపార్టుమెంట్లు దీని ప్రత్యేకత. చైనీస్ వరిపంట మెట్టు పొలాల నుండి స్ఫూర్తి పొంది ఈ నిర్మాణాన్ని రూపొందించారు. ప్రతి అపార్టుమెంటుకు విశాలమైన టెర్రస్ ఉన్నప్పటికీ, వెంటిలేషన్, లైటింగ్, అగ్నిమాపక భద్రత వంటి సవాళ్లు కూడా ఈ భవనం ఎదుర్కొంటోంది. ఇది కున్‌షాన్ నగరంలో ప్రముఖ పర్యాటక ఆకర్షణగా మారింది.




## ఓటీటీకి 'మరీచిక'

అనుపమ పరమేశ్వరన్, రెజీనా కాసాండ్రా, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటించిన సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ 'మరీచిక'. ఎన్నో వాయిదాల తర్వాత మే 29న థియేటర్లకు వచ్చిన చిత్రం, ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేక బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. థియేటర్‌లో మిస్సైన వారి కోసం సినిమా ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో డిజిటల్ అరంగేట్రం చేసింది. ప్రేక్షకులు ఇప్పుడు ఈ చిత్రాన్ని తమ ఇళ్లలోనే సౌకర్యవంతంగా వీక్షించవచ్చు. సతీష్ కాశెట్టి దర్శకత్వం వహించిన చిత్రానికి లెజెండరీ సంగీత దర్శకుడు ఇళయరాజా మ్యూజిక్ అందించారు. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘా చిలకా సినిమాను నిర్మించారు.





## కాజల్.. వెరీ ఇంట్రెస్టింగ్

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఎన్బీకె111'. వెంకట సతీష్ కిలారు అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న సినిమాపై, ఇటీవల విడుదలైన బాలకృష్ణ బర్త్‌డే గ్లింప్స్ ఇప్పటికే భారీ అంచనాలను క్రియేట్ చేసింది. తాజాగా, సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఎప్పుడూ గ్లామరస్ పాత్రల్లో కనిపించే కాజల్‌ను ఈసారి డైరెక్టర్ గోపీచంద్ మలినేని చాలా విభిన్నంగా, ఒక పవర్‌ఫుల్ డీగ్లామ్ లుక్‌లో ప్రెజెంట్ చేశాడు. యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామాలో ఆమె క్యారెక్టర్ చాలా ఇంటెన్సివ్‌గా, యూనిక్‌గా ఉండబోతోందని లుక్ చూస్తేనే అర్థమవుతోంది. మరో విశేషం ఏంటంటే, ఈ చిత్రంలో మంచు మనోజ్ ఒక కీలకమైన పాత్రలో నటిస్తున్నాడు. పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్స్, గ్రాండ్ విజువల్స్ మరియు థమన్ అందించే హై-ఆక్టేన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సినిమా బాలయ్య కెరీర్‌లోనే మరో మైలురాయిగా నిలవబోతోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా సాగుతోంది.

## ఆ మార్కెట్‌పై సందీప్ ఫోకస్

ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమా టాలీవుడ్ పరిధిని దాటి పాన్ వరల్డ్' స్కేల్‌లో ప్లాన్ అవుతోంది. ఈ చిత్రాన్ని భారతీయ భాషలతోపాటు మాండరిన్, జపనీస్, కొరియన్‌వంటి మొత్తం ఎనిమిది భాషల్లో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. మన సినిమాలు ఇక్కడ హిట్ అయ్యాక విదేశాల్లో డబ్ చేయడం కాకుండా, ముందే గ్లోబల్ రిలీజ్ టార్గెట్ పెట్టుకోవడం ఒక డేరింగ్ స్టెప్. కొరియా, జపాన్ ప్రేక్షకులకు డార్క్ కంటెంట్, రా యాక్షన్ సినిమాలు అంటే చాలా ఇష్టం. సందీప్ వంగా అగ్రెసివ్ టేకింగ్ కూడా అదే స్టైల్‌లో ఉంటుంది. ఇందులో ప్రభాస్ సస్పెండ్ అయిన పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, ఇంటర్నేషనల్ క్రైమ్ సిండికేట్‌ను ఒంటరిగా ఎదుర్కొనే పాత్రలో కనిపిస్తున్నారు. కొరియన్ మూవీ లవర్స్ ఆశించే ఎమోషన్, బ్లడ్ షెడ్ ఈ డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌లో పుష్కలంగా ఉండటంతో ఈ కాన్సెప్ట్ అక్కడ బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ నమ్ముతున్నారు. టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న సినిమాలో త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా, వివేక్ ఒబెరాయ్ పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ అంతర్జాతీయ ప్రయోగం గనక పర్ఫెక్ట్‌గా క్లిక్ అయితే, ఈస్ట్ ఏషియన్ దేశాల నుంచి వచ్చే కలెక్షన్లతో టాలీవుడ్ బాక్సాఫీస్ లెక్కలు, బిజినెస్ రేంజ్ పూర్తిగా మారిపోవడం ఖాయం.




## ధనుష్ హీరోగా 'ఓం'

ధనుష్ హీరోగా రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఓం'. తాజాగా సినిమా టైటిల్‌ను ప్రకటిస్తూ పవర్ఫుల్ వీడియోను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఎర్రచందనం నేపథ్యంలో సాగే కథతో దీన్ని రూపొందించినట్టు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. దీంతో ఈ సినిమాను అల్లు అర్జున్ 'పుష్ప'తో పోలుస్తూ నెట్టింట పోస్టులు దర్శనమిచ్చాయి. ఇందులో కూడా ధనుష్ ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తారంటూ చర్చ జోరందుకుంది. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. "మేం కేవలం సినిమాలోని చిన్న సీన్‌ను మాత్రమే చూపించాం. 'ఓం'లో మరెన్నో కొత్త అంశాలున్నాయి. మీరు సినిమా చూశాక అవి అర్థమవుతాయి. అప్పుడు నిర్ణయించండి. టైటిల్ టీజర్ చూశాక ఒక్కొక్కరు ఒక్కో కోణంలో ఆలోచిస్తున్నారు. మేం ప్రేక్షకుల్లో ఓ చర్చను సృష్టించడానికే ఈ గ్లింప్స్ విడుదల చేశాం" అని చెప్పారు. అయినా 'పుష్ప'తో వస్తోన్న పోలికలను ఖండించకపోవడం, ఆ సినిమానే పోలి ఉంటుందని స్పష్టం చేయకపోవడంతో సస్పెన్స్ అలానే కొనసాగుతోంది. ఇందులో మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల కీలక పాత్రలు పోషిస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా ఎర్రచందనం నేపథ్యంలో సాగే యాక్షన్ థ్రిల్లర్ ఇది ముస్తాబవుతోంది. రెండు భాగాలుగా రానున్న సినిమా మొదటి పార్ట్ 'చాప్టర్1: ఉదిరమ్: ది బ్లడ్ వుడ్ అక్టోబర్ 16న విడుదల కానుంది.





## పోస్టర్!




## ఓటీటీకి రవిబాబు 'రేజర్'

వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు రవిబాబు రూపొందించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'రేజర్' ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. థియేటర్లలో పెద్దగా ప్రభావం చూపించలేకపోయిన ఈ 'ఏ' రేటెడ్ చిత్రం ప్రస్తుతం తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతోంది. 2 గంటల 4 నిమిషాల రన్‌టైమ్ ఉన్న సినిమాను థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో వీక్షించవచ్చు. రవిబాబు మార్క్ సస్పెన్స్ ఎలిమెంట్స్ ఓటీటీ ఆడియన్స్‌ను ఏ మేరకు ఆకట్టుకుంటాయో చూడాలి. ఈ సినిమాలో తనీష్ అల్లాడి, ఇనయా సుల్తానా, బేబీ తేజల్ విఖ్యాతి, బెనర్జీ, రామరాజు కీలక పాత్రలు పోషించారు. రవిబాబు మరియు దగ్గుబాటి సురేష్ బాబు సంయుక్తంగా నిర్మించిన చిత్రానికి రాజేష్ సంగీతం అందించారు.





## అందుకే.. అలాగయ్యా

సెలబ్రిటీల బరువుకు సంబంధించి సోషల్ మీడియాలో ఎప్పుడూ ఏదోక చర్చ జరుగుతూనే ఉంటుంది. కొన్ని రోజుల క్రితం సమంత లుక్ హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డైటింగ్ చేసి చాలా సన్నగా అయ్యారని కొందరు కామెంట్స్ చేశారు. తాజాగా వాటిపై ఆమె స్పందించారు. మయోసైటిస్ కారణంగా తాను ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాల్సి వచ్చిందని దాని కారణంగానే తాను సన్నగా అయినట్లు తెలిపారు. ఎదుటివారి గురించి జనాలు సులభంగా కామెంట్ చేసేస్తారని అసహనం వ్యక్తంచేశారు. "గతంతో పోలిస్తే ఇప్పుడు నేను కావాల్సింది తినగలుగుతున్నా.
మరీ ఎక్కువ తిన్నా కూడా మయోసైటిస్ ఎఫెక్ట్ అవుతుందని మితంగా తింటున్నా. చాలామంది నేను కనిపించగానే 'ఎందుకు బరువు తగ్గావు' అని అడుగుతుంటారు. ఒకరి జీవితంలో ఏం జరుగుతుందో ప్రజలకు ఎప్పటికీ తెలియదు. నేను కావాలని డైటింగ్ చేసి బరువు తగ్గలేదు. నాకు తినాలని ఉన్నా కూడా తినలేని పరిస్థితి. అందుకే తినలేకపోయాను" అని చెప్పారు. ఇక తన పెంపుడు పిల్లికి జెలాటో అనే ఐస్ క్రీమ్ పేరు పెట్టడం వెనక ఉన్న కారణాన్ని కూడా సమంత వివరించారు. తాను రెండేళ్లు ఆహారం సరిగ్గా తీసుకోలేదని.. ఏం తిన్నా రోగనిరోధక శక్తిపై ప్రభావం చూపేదని చెప్పారు. పరిమితంగా ఉప్పు, కారం లేకుండా ఒకేరకమైన ఆహారం రెండేళ్లు తీసుకున్నట్టు చెప్పారు. ఆ తర్వాత డాక్టర్లు అనుమతించిన మొదటి పదార్థం 'జెలాటో' ఐస్ క్రీమ్ అని అది కూడా చక్కెర లేకుండా తినాలని సూచించినట్టు తెలిపారు. తాను ఆ ఐస్క్రీమ్ కోసం ఎంతో ఆశగా ఎదురుచూసేదానినన్నారు. అందుకే తన పెంపుడు పిల్లికి ఆ పేరు పెట్టినట్టు చెప్పారు. ఇక సినిమా విషయానికొస్తే.. సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆదరణ సొంతం చేసుకుంటోంది.